# అన్నమయ్య శ్రీ వేంకటేశ్వర శతకం - ఒక పరిశీలన

## ( A CRITICAL STUDY OF ANNAMACHARYA SRI VENKATESWARA SATAKAM)


**పరిశోధన :**
విడదల శ్రీదేవి

**పర్యవేక్షణ :**
ఆచార్య కడప రమణయ్య
**పీఠాధిపతి**


**పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి**
**ఎం.ఫిల్ డిగ్రీ కోసం సమర్పించబడిన**
**లఘు సిద్ధాంత వ్యాసం**


**సాహిత్య పీఠం**
**రాజమండ్రి ప్రాంగణం**
**ఫిబ్రవరి -1997**

## ధృవీకరణ పత్రం

నా పర్యవేక్షణలో పరిశోధన సాగించి సాహిత్య పీఠం నుంచి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి కుమారి విడదల. శ్రీదేవి సమర్పిస్తున్న 'అన్నమయ్య శ్రీ వెంకటేశ్వర శతకం - ఒక పరిశీలన' అనే ఈ లఘు సిద్ధాంత గ్రంథం ఎం.ఫిల్ పట్టాకోసం అన్నివిధాలా అర్హమైనదని, వీరు స్వయంగా రూపొందించారని ధృవీకరిస్తున్నాను. ఇది కానీ ఇందులోని భాగాలు కానీ ఇంతకు ముందు వేరొక డిగ్రీ, డిప్లమాలకు కానీ, మరింకే విశ్వవిద్యాలయానికి, ఏ సంస్థకు సమర్పించబడలేదు.

పర్యవేక్షకుడు

8-2-97

ఆచార్య కడప. రమణయ్య.

పీఠాధిపతి.

పీఠాధిపతి
సాహిత్య పీఠం
తెలుగు విశ్వవిద్యాలయం
రాజమండ్రి ప్రాంగణం

## హామీ పత్రం

'అన్నమయ్య శ్రీ వెంకటేశ్వర శతకం - ఒక పరిశీలన' అనే ఈ లఘు సిద్ధాంత వ్యాసాన్ని నేనే స్వయంగా రాశానని ఈ పరిశోధన నా స్వయంకృషి ఫలితమేనని దీనిని నా పర్యవేక్షకుల ఆధ్వర్యంలో రచించానని ధృవీకరిస్తున్నాను.

పరిశోధకురాలు

వి. శ్రీదేవి

18-2-97

విడదల. శ్రీదేవి.

# విజ్ఞానప్రపంచం

# విషయ సూచిక


కృతజ్ఞతలు i

ఉపక్రమణిక iv

మొదటి ప్రకరణం 1-22

శ్రీ వేంకటేశ్వర శతక విషయ సంగ్రహం

1.1. సౌందర్య ప్రణయం.

1.2. వీక్షణా ప్రణయం.

1.3. సరస ప్రణయం.

1.4. విహార ప్రణయం.

1.5. కుపిత ప్రణయం.

1.6. విరహ ప్రణయం.

1.7. వినోద ప్రణయం.

1.8. సంభోగ ప్రణయం

రెండో ప్రకరణం 23-59

శ్రీ వేంకటేశ్వర శతకంలోని కవితాంశాలు

2.1. శ్రీకారం

2.2. ఛందస్సు

(i) లఘు యకార ప్రాస

(ii) ర-ఱ ప్రాస

(iii) ళ-ల ప్రాస

2.3. రసరామణీయకత.

(i) శృంగారరసం

(ii) విభావం

a. ఆలంబన విభావం

b. ఉద్దీపన విభావం

1. ప్రాయం.

2. సామగ్రి.

3. చేష్ట.

c. తటస్థ విభావం

(iii) అనుభావం.

(iv) సాత్త్వికభావాలు

2.4. అలంకారాలు.

(i). శబ్దాలంకారాలు
a. వృత్త్యనుప్రాస
b. ద్వ్యప్రాసము
(ii) అర్థాలంకారాలు.
(a) ఉదాత్తాలంకారం.
(b) అత్యుక్తి.
(c) స్వభావోక్తి
(d) రూపక
(e) అతిశయోక్తి
2.5. మకుటము.
2.6. ఆత్మీయత.
2.7. వర్ణనలు.
(i) విహార వర్ణన.
(ii) విరహ వర్ణన.
(iii) రతి వర్ణన.
(iv) వేంకటేశ్వర అలిమేలుమంగ మహాత్మ్యవర్ణన.
2.8. జాతీయాలు- పలుకుబడులు.
2.9. పదప్రయోగ విశేషాలు.
(i). ధ్వన్యానుకరణం.

## మూడో ప్రకరణం. 60 – 83

## 'శ్రీ వేంకటేశ్వర శతకంలో సాంఘిక పరిస్థితులు

3.1. అలంకరణ

(i) భూషణాలంకరణ

(ii) కేశాలంకరణ

3.2. ఆహార పదార్థాలు.

3.3. వినోదాలు

(i) ఆటలు

(ii) విలాసాలు

(iii) సుగంధ ద్రవ్యాలు

3.4. పూలు.

3.5. పక్షులు

3.6. ఆచార వ్యవహారాలు

(i) వివాహం

(ii) భార్యాభర్తలు

(iii) పూజా విధానం

(iv) శృంగారం

(v) ప్రసాద నివేదన

(vi) మంగళ హారతి

3.7. ఉత్సవాలు.

(i) గరుడోత్సవం

(ii) డోలోత్సవం.

(iii) కనక వాహనోత్సవం.

(iv) కళ్యాణోత్సవం.

నాల్గో ప్రకరణం 84-116

ఆంధ్ర సాహిత్యంలో అన్నమయ్య స్థానం

4.1. పదకవితా పితామహునిగ

4.2. ద్విపద కర్తగ.

4.3. మంజరీ ద్విపద కర్తగ.

4.4. శతక కర్తగ.

4.5. లక్షణ కర్తగ.

4.6. బహు భాషావేత్తగ

4.7. వ్యక్తిత్వం

4.8. ఆంధ్ర సాహిత్యములో అన్నమయ్య స్థానం.

5. ఉపయుక్త గ్రంథసూచిక 117-119

# ప్రతిధ్వని

# కృతజ్ఞతలు

అన్నమయ్య శ్రీ వేంకటేశ్వర శతకం
ఒక పరిశీలన అనే అంశం మీద పరిశోధనకు నాకు అవకాశం
కల్పించిన నాటి తెలుగు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు
ఆచార్య. పేర్వారం జగన్నాథం గారికి, ప్రస్తుత ఉపాధ్యక్షులు
నాయిని కృష్ణకుమారి గారికి,

పర్యవేక్షణా బాధ్యత వహించిన
పీఠాధిపతి ఆచార్య. కడప రమణయ్య గారికి
పరిశోధనలో సలహాలిచ్చిన డా॥ అల్లం పద్మబాల గారికి,

సాహిత్యపీఠం బోధన మరియు
బోధనేతర సిబ్బందికి, గ్రంథాలయ సిబ్బందికి,

పరిశోధనకు అవసరమైన పుస్తకాలందించిన
శ్రీనివాస సింగ్, డా॥ కరుటూరి. పద్మావతి గార్లకు,

నాకు జన్మనిచ్చిన ప్రత్యక్ష దైవాలు
విడదల రామకోటేశ్వరరావు, ధనలక్ష్మి. గార్లకు,

నాగార్జున విశ్వవిద్యాలయంలో నా
గురువర్యులు ఆచార్య. గంగప్ప గారికి, ఆచార్య. బాలగంగాధరరావుగారికి,
డా॥ సత్యవతి, కృపాచారి గార్లకు,

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో
విశ్రాంతాచార్యులు తుమ్మపూడి. కోటేశ్వరరావు గారికి,

రాజమండ్రిలో ఆత్మీయ బంధువులు
శివాజి, లక్ష్మి, పద్మ, ప్రసాద్, లక్ష్మిగార్లకు

సాహిత్యపీఠ మిత్రులు శారద,
రమ, వినోదిని, శివరామ కృష్ణ, కృష్ణయ్య, దేవేందర్,
ఈశ్వరరెడ్డి లకు,

నా అభ్యున్నతికి అంకురార్పణ చేసిన
ప్రేమ మూర్తులు తాతయ్య బత్తు సుబ్బారావు,
అమ్మమ్మ వెంకట సుబ్బమ్మ గార్లకు, నాయనమ్మ హనుమాయమ్మ గారికి,

సదా నా శ్రేయస్సునాకాంక్షించే నా
తమ్ముడు మైత్రేయపతికి, నా చెల్లెళ్ళు కాదంబరి, లోపాముద్రలకు,
ఎంతో శ్రమకోర్చి నా సిద్ధాంతగ్రంథానికి
అక్షరాలంకరణ చేసిన ప్రియమైన తమ్ముడు రవీందర్‌కు,
ఎందరో హితులు, మరెందరో సన్నిహితులందరికీ మాటలకందని
నా మనః పూర్వక అభివందనాలు.

# ఉపక్రమణిక

# ఉపక్రమణిక

సాహిత్యంలో శతకం ఒక విశిష్ట ప్రక్రియ. కవులే కాకుండా వాగ్గేయకారులు కూడా అనేకమైన శతకాలు రచించారు. 32 వేల సంస్కృతాంధ్ర సంకీర్తనలు రచించి పద కవితా పితామహుడైన అన్నమయ్య కూడా పన్నెండు శతకాలు రచించినట్లు తాళ్ళపాక చిన్నన్న రచించిన 'అన్నమాచార్య చరిత్ర'ను బట్టి తెలుస్తుంది. ఆ పన్నెండు శతకాల్లో వేంకటేశ్వర శతకం ఒక్కటే లభ్యమైంది.

చాలా శతకాల మీద రకరకాల పరిశోధనలు వెలువడ్డాయి. కాని నా దృష్టికి అందినంత మేరలో అన్నమయ్య శ్రీ వేంకటేశ్వర శతకం మీద పరిశోధన జరిగినట్లు కనిపించలేదు. ఈ శతకం మీద పరిశోధన చేయవల్సిన అవసరం ఎంతైనా వుందని తోచింది.

ఈ శతకంలో ఉన్న విషయం అలిమేలు మంగా వేంకటేశ్వరుల ప్రణయ వర్ణన. ఈ వ్యాసంలో

ప్రణయతత్త్వాన్ని కవితారీతుల్ని శతకాన్ని బట్టి తెలుస్తున్న ఆనాటి సాంఘిక స్థితిగతుల్ని ఆంధ్రసాహిత్యంలో అన్నమయ్య స్థానాన్ని వివరించడమైంది.

'శ్రీ వేంకటేశ్వర శతక విషయ సంగ్రహం' అనే మొదటి ప్రకరణంలో శతకంలోని విషయాన్ని సౌందర్యప్రణయం, వీక్షణప్రణయం, సరసప్రణయం, కుపిత ప్రణయం, విరహప్రణయం, వినోద ప్రణయం, సంభోగ ప్రణయం, వివాహ ప్రణయం — అనే అంశాలుగ వింగడించి పరిశీలించడమైంది.

'వేంకటేశ్వర శతకం - కవితా రీతులు' అనే రెండో ప్రకరణంలో కృతినాది, ఛందస్సు, రసరామణీయకత, అలంకారాలు, వర్ణనలు, ఆత్మీయత, జాతీయాలు-పలుకుబడులు, పదప్రయోగాలు అనే అంశాల పరిశీలన వుంది.

'శ్రీ వేంకటేశ్వర శతకం - సాంఘిక పరిస్థితులు' అనే మూడో ప్రకరణంలో శతకంలో వ్యక్తమయ్యే

నాటి అలంకరణ, ఆహార పదార్థాలు, వినోదాలు, విలాసాలు, పూలు, పక్షులు, ఆచార వ్యవహారాలు, పూజా విధానం, ప్రసాద నివేదన, మంగళ హారతి, ఉత్సవాలను వివరించడమైంది.

పదకవితా పితామహునిగ, ద్విపద కర్తగ, మంజరీ ద్విపద కర్తగ, శతక కర్తగ, లక్షణ కర్తగ, బహు భాషావేత్తగ 'ఆంధ్ర సాహిత్యంలో అన్నమయ్య స్థానం' అనే నాల్గో ప్రకరణంలో ఆంధ్ర సాహిత్యంలో అన్నమయ్య స్థానం వివరించడమైంది.

మొదటి ప్రకరణం

# శ్రీ వేంకటేశ్వర శతకం విషయ సంగ్రహం

# శ్రీ వేంకటేశ్వర శతకవిషయసంగ్రహ

'శ్రీ వేంకటేశ్వర శతకాన్ని'
తాళ్ళపాక అన్నమయ్య రచించాడు. అన్నమయ్య "శతకముల్ పదిరెండు" రచించినట్లు తాళ్ళపాక చిన్నన్న రచించిన 'అన్నమాచార్య చరిత్ర'లో చెప్పాడు. అన్నమయ్య రచించినట్లు చెప్పిన పన్నెండు శతకాల్లో 'శ్రీ వేంకటేశ్వర శతకం' ఒకటే లభ్యమైయింది. 'అలమేలుమంగకు నాధు మార్గమున' చెప్పిన శతకం ఇదికాదు

'శ్రీ వేంకటేశ్వర శతకం'లో వంద పద్యాలున్నాయి. ఇది చంపక, ఉత్పల మాలల తో కూడిన శతకం. 'వేంకటేశ్వరా!' అనే మకుటంతో సాగుతుంది. అలమేలుమంగ శ్రీనివాసుల శృంగారాన్ని అలంకారికంగా రసికజన మనోహరంగా చిత్రించే సుందర రచన ఇది ఇందులో ప్రతి పద్యంలో సృష్టిరహస్యం, జీవపరమాత్మల సంయోగం, విశిష్టాద్వైత సిద్ధాంత సారం కన్పిస్తాయి. ఈ శతకం ఆదిదంపతుల నిద్దరిని సంబోధిస్తూ విడబాటెరగని అలమేల్మంగ వేంకటేశ్వరుల సంయోగ

శృంగారానికి ప్రతీకగా నిలుస్తుంది.

"సాధారణంగా శతకములు దేవతను గురించి వ్రాయబడునో ఆ దేవతను మాత్రమే సంబోధించు రీతిని శతక రచన సాగుచుండును. కాని యిందట్లు కాక అపూర్వముగ దివ్యదంపతుల నిరువురను సంభావించు రీతిని రచన సాగినది. అర్ధనారీశ్వరుడని పేరుగాంచిన పరమశివుని గూర్చిన శతకములందేని యింతకు మునుపిట్టి ప్రయత్నము జరిగియుండలేదు. అందుకే యీ శతకము నవ్యకావ్యమని" [1] పేరుగాంచింది.

అలమేలుమంగ ఎప్పుడూ వేంకటేశ్వరుని హృదయం లోనే ఉంటుంది. అందుకే తిరుపతిలో అలమేలుమంగకు ప్రత్యేకంగా ఆలయం లేదు. శ్రీనివాస హృదయమే ఆ దేవి నిలయం. పద్మావతీ హృదయస్థితుడు శ్రీనివాసుడు. ఆ యిద్దరి లీలావిలాసమే ప్రకృతి చైతన్యం. లక్ష్మీ శ్రీనివాసుల సంయోగమంటే జీవపరమాత్మల కలయికే. ఇట్లాంటి భావాలకు ప్రతిబింబమే 'శ్రీ వేంకటేశ్వర శతకం' అనవచ్చు.

---

1. తాళ్ళపాక కవుల కృతులు - వివిధ సాహిత్య ప్రక్రియలు
డా॥ వేటూరి ఆనందమూర్తి మే 1974 పు. 329

ఈ శతకం చివరి అంకితాంకిత పద్యం చూడండి.

"అమ్మనిపేఁ దాళ్ళపాక ఘనుఁ డన్నఁడు పద్యశతంబు జెప్పఁగాఁ
కొమ్మని వాక్ప్రసూనముల గూరిమితో నలమేలు మంగకున్
నెమ్మది నీవు చేకొని యనేక యుగంబుల బ్రహ్మకల్పముల్
సమ్మద మంది వర్ధిలును జవ్వన లీలల వేంకటేశ్వరా!"[1]

'శ్రీ వేంకటేశ్వర శతకం' లో అలమేల్మంగా శ్రీనివాసుల ప్రణయ వృత్తాంతమే ప్రధానంగా చిత్రించబడినది. ఈ ప్రణయాన్ని సౌందర్య ప్రణయం, వీక్షణ ప్రణయం, సరస ప్రణయం, విహార ప్రణయం, వినోద ప్రణయం, విరహ ప్రణయం, కుపిత ప్రణయం, సంభోగ ప్రణయం, అని విభజించవచ్చు.

## 1.1 సౌందర్య ప్రణయం :-

శృంగారాన్ని రసరాజంగ అలంకారికులు పేర్కొన్నారు. శృంగార భావానికి మొదటి మెట్టు సౌందర్యం, స్త్రీ, పురుషుల ఇద్దరి మధ్య ఆకర్షణ కలిగేందుకు ప్రధాన కారణం. సౌందర్యమే. అన్నమయ్య 'శ్రీ వేంకటేశ్వర శతకం'లో

1. శ్రీ వేంకటేశ్వర శతకం – 100 ప

అలమేలుమంగ శ్రీనివాసుల సౌందర్యాన్ని శిఖానఖపర్యంతంగా చిత్రించినప్పటికీ నాయికానాయకుల మధ్య ఆకర్షణ కలగటానికి ప్రధానం రూప సౌందర్యమేనని భావించాడు. అలమేలుమంగ రూపాన్ని ఇలా వర్ణించాడు.

"ఓ లలితాంగి! యో కలికీ! యో యెల జవ్వని! యో వధూటి
గోల మెఱుంగుఁ జూపు తనుఁ గోసల నా యలమేలు మంగ"[1] అని

"పక్ష్మల నేత్ర యో చిలుక పల్కుల కల్కి సరోజవల్లి యో
లక్ష్మీ లతాంగి యో బవర కళావతి యో యలమేలు మంగ"[2] అని

"ఓ కమనీయ కంబుముఖీ యో వరరాయని తల్లి యో సుధా
పై కత చాతురీ జఘన చకోరి యో యలమేలు మంగ"[3] అని

ఇంకా కృపావతి, ఇందుముఖి, మంజులవాణి, మానవ శిరోమణి, మీనచకోరనేత్రి, అంబుజనేత్రి, మృగలోచన, లతాప్రతిమ, చకోర బొమ్మ, పరమేశ్వరి, పల్లవపాణి, జగదేక మాత, అని అనేక రకాల పద చిత్రాలతో పద్మావతి రూప సౌందర్యాన్ని వర్ణించాడు.

శ్రీ వేంకటేశ్వర స్వామి రూప సౌందర్యాన్ని –

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం – 5వ ప.
2. " " – 19 ప.
3. " " – 36 ప.

"ఇలతఁ బేలు మేలు మంగ విభుండే తాడెవో కలశాబ్ధి కన్యకున్
సతతముఁ జిత్త మిచ్చిన రసజ్ఞుఁడు ప్రాజ్ఞుడు సర్వవైభవో
న్నతుఁడు రమాసతీ ప్రియుఁడు నందక శార్ఙ్గధరుండటంచు ని
న్నతిపటు మెచ్చి మెచ్చి కొనియాడుచు రెప్పుడు వేంకటేశ్వరా!"[1]

అని అన్నమయ్య వర్ణించాడు.

కేవలం స్పష్టమైన రేఖాచిత్రాలో కాకుండా మనస్తత్వ సమ్మిళితమైన ఆంగిక చేష్టలను జతచేసి నాయికా నాయకులు పరవశులైనారని వర్ణించడం అన్నమయ్య ప్రత్యేకత.

"లలితపుఁ గంకణాంగద కల ధ్వాని ఘల్లుని మ్రోయ నుంగరం
బులు మణిదీప కాంతుల ప్రభుత్వములో నలమేలుమంగ గు
బ్బల పెను ద్రేగులో దుఱుము భారములో నిను జేరవచ్చునం
దెలు మొలనూలు ఘంటలు, జలి ధ్వని తివంగ వేంకటేశ్వరా!"[2]

అనే పై పద్యంలో ఉంగరం, మణిదీప కాంతుల అలంకరణ చూపులు, గుబ్బల పెనుద్రేగు, తురుము భారము అవయవిక సౌందర్య చిహ్నాలు,

1. శ్రీ వేంకటేశ్వర శతకం — 77 ప.
2. " " — 20 ప.

కొంత కాలానికి కల్యాణి 'ఘల్లని మ్రోయుచు నల్లగా'[?] అంటారు

సమయానుకూల ఘంటీలం ప్రయత్నను లేమినిర్లగా రావడం

వింటూ ఉంటారు. అలాగే, అలంకారాలలో కూడుకున్న అంగన

స్త్రీల పై పురుషుడు దాసుడుకావడం సహజమే. దాన్ని

అన్నమయ్య ఎన్నో పద్యాలలో చక్కగా వర్ణించాడు.

## 1.2. వీక్షణ ప్రణయం:-

వీక్షణమంటే చూపు అని అర్థం.

చూపులనే కాక భావాలను ప్రతిబింబిస్తాయి. ఆకలి, కరుణ, భక్తి, విరహం, ప్రణయం, ప్రమోదం, వాత్సల్యం, వెక్కిరింపు, వెటకారం వంటి భావాలను ప్రదర్శించే శక్తి వీక్షణాలకుంది. ప్రణయంలో వీక్షణం ప్రధానపాత్ర వహిస్తుంది. అన్నమయ్య అలివేలుమంగా శ్రీనివాసుల వీక్షణ ప్రణయాన్ని మనోజ్ఞంగా వర్ణించాడు.

"ఒక మఱి నీవు కన్గొనల నొయ్యనఁ జూచిన నీవిభుండు లో
గక వికచద్యుతి జేరునటు కౌఁగిటఁ గోయలమేలు మంగ నీ
వికచ విలాస ముఖ పద్మింద మరందపు దేనే పలుకులన
నికసుక పంక్తి నీకుఁ దల పించును నీ సలిల వేంకటేశ్వరా!"[1]

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం – 7 ప.

అలాగే పై పద్యంలో అన్నమయ్య ఒకసారి అలమేలుమంగ శ్రీనివాసుని కళ్ళల్లోకి చూస్తే వెంకటేశ్వరుడు కౌగిలించుకొంటాడని వర్ణించాడు.

"ఓ చెలి యోలతా పుత్తళియో మృగలోచన యోచకోరి రో
యో చదురాల! యో చిలుక యో...... యలమేలుమంగ నీ
చూచిన చూపులతో విభుడు చూచిన చూపులటంచు నీ సఖిన్
ఖేచర సిద్ధ కామినులు కీర్తన సేతురు వెంకటేశ్వరా!"[1]

పై పద్యంలో అన్నమయ్య నాయికానాయకులైన అలమేలుమంగ శ్రీనివాసుల చూపులకు ఏకత్వాన్ని ఆపాదించాడు.

ఇంకా రెప్పల నవ్వు (46) అనీ, చల్లని చూపు (38), అనీ, నిడువాలిక చూపు నివాళి (67) అనీ, చూపులనే జిగి (74) అనీ, నిడువాలిక కన్నుల నిగ్గుదేలంగా (13) అనీ, చూచిన చూపులతో విభుండు చూచిన చూపులు (27) అనీ, అలమేలు మంగ నేత్రాంచల గర్వ వీక్షణ సుహాసములతో (45) అనీ, ధళధళ మించు కన్నుగవ తమ్ముల దుమ్ములు జూపు చిమ్మినన (95) అని చూపుల్ని వర్ణించాడు. విలాసవంతమైన రకరకాల చూపులతో స్త్రీలు మగవాళ్ళని

1. శ్రీ వేంకటేశ్వర శతకం - 27 ప.

లొంగదీసుకోవడానికి అన్నమయ్య అమోఘంగా వేంకటేశ్వరుల సంధ్య చూపించాడని చెప్పవచ్చును.

## 1.3 సరస ప్రణయం :-

సరస సల్లాపాలు ప్రణయాన్ని ప్రజ్వలింప చేస్తాయి. సరసం లలిత కోమల శృంగార భరితం. సరస ప్రణయంలో సౌందర్య ప్రశంస, ఎదుటి వ్యక్తి చేష్టలు వంటి ప్రస్తావనలుంటాయి. ఈ సరసానికి ఆహ్వానం, ఏకాంతం, అనుబంధం వంటి అంశాలు దోహదం చేస్తాయి. సరస ప్రణయాన్ని ఈ శతకంలో అన్నమయ్య రసరంజితంగా వర్ణించాడు. నాయికను లోబరుచుకునేందుకు నాయకుడు చేసే ప్రయత్నాల్లో సౌందర్య ప్రశంస ఒకటి. దాన్ని అన్నమయ్య, కింది పద్యంలో వర్ణించాడు.

"పక్ష్మలనేత్ర యో చిలుక పల్కుల కల్కి సరోజవల్లి యో
లక్ష్మి లలాంగి యో బహు కళావతి యో యలమేలు మంగ నీ
సూక్ష్మ వివేక లీలలకు జొక్కితి నంచున ఖిండు పల్లికా
లక్ష్మి వికాసితన సలతి జేలంగంగ జేయుచు వేంకటేశ్వరా!"[1]

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం– 19 ప.

## 1.4 విహార ప్రణయం :-

పరుగెత్తే వయస్సులో మనస్సు ఎప్పుడూ కొంటెతనంగా కూడా విహరిస్తుంది. ఇటువంటి సమయాల్లో ప్రకృతి సౌందర్యాన్ని చూసి పరవశించడం, ఆహ్లాదకరమైన సుగంధ సుమన వనాల్లో నాయికానాయకులు యథేచ్ఛగా విహరించడం విహార ప్రణయం. అన్నమయ్య శ్రీ వేంకటేశ్వర శతకంలో' విహార ప్రణయ సన్నివేశాలు కోకొల్లలు.

"వెలయు వసంత వేళ వన వీధుల సంపంగి పుష్ప తోటలలో
నలరుచు పుష్ప వృష్టి నలపార్చుచు నీ యలమేలు మంగతో
నలరంగ నేగివచ్చి యలపారఁగ గ్రమ్మి యతి మజ్జనంబు పెం
పొలయగ నాడు తీర్థముల నుబ్బు పయోధుల వేంకటేశ్వరా!"[1]

అనే పద్యంలోను వసంత కాలంలో అలమేలుమంగా శ్రీనివాసులు వనవీధుల సంపంగి పుష్పాల తోటలలో విహరించుటను కన్నుల పండుగగా వర్ణించాడు.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం – ప. 41

"వెలయఁగ వేంకటాచలము వీథులయందున్న
పూరంగ వేగ వచ్చి యలపారఁగ నయ్యలు మేలు పుష్పగం
నారఁగ గొరకపుష్పాల లీలాగన అమ్మలు నేసుజల్లఁగా
గల తల నవ్వి యిమ్మగఁ గల కంఠ శుకావళి వేంకటేశ్వరా!"[1]

- అనే పద్యంలోనూ వెంకటాచల వీథుల్లోని పుష్పాల చెట్ల నుండి వెలువడు సువాసనకు శ్రీనివాసుడు ఆనందభరితుడై అలమేలుమంగా సహితంగా విహరించుటను వర్ణించాడు.

"ఒక్కొకనాటి రాత్రి సకలోన్నతుడైన ఖగేంద్రు మూర్ధముఁ
నెక్కి వినోద లీల జరియించుచు నయ్యలమేలుమంగ నా
ముకుళిత జేర్చుచున్ బవర విహారముచే వనవీథులం బ్రియం
బెక్కువగాఁ జెలంగు విధమేమని చెప్పుదు వేంకటేశ్వరా!"[2]

అనే పద్యంలోను అన్నమయ్య అలమేలుమంగ శ్రీనివాసులు ఒక్కొక్క రోజు గరుడ వాహనంపై వనవీథుల్లో విహరించుటను వర్ణించాడు.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం — 42 ప.
2. " " — 24 ప.

"అందవు కోసి యిమ్మనవి విరులంగాను జేరలామేలు పరంగ నా
న్నుండగ గోరం జెక్కులంటు నాకిచ్చిన నాకును నందవంచు స
య్యొందు ముక్కి ప్రియంబులార నెత్తుచు బువ్వులు కొలుచేయని
ష్యంద మరంద ఘూర్ణరస సంగతు లబ్బెను వేంకటేశ్వరా!"[1]

అనే పద్యంలో నాయికానాయకులు విహారంలో ఉన్నారు. నాయికకు పువ్వులంటే ప్రాణం. దగ్గరలో వాసనలు వెదజల్లే పువ్వులు కనబడ్డాయి. తనకు అందక పోవడంచేత నాయిక నాయకుణ్ణి వేడుకుంది. తనకూ ఆ పువ్వులందవని నాయికను ఉడికించి నాయకుడు చివరకు ఆ పువ్వులు కోసి యిస్తాడు. నాయిక కోరింది పువ్వులు. నాయకుడు కోరుకొన్నది పువ్వులాంటి సతీమణిని. ఇట్టివి వనవిహార ప్రణయ సన్నివేశాలు.

**1.5 కుపిత ప్రణయం :-** కుపిత అనిన అలుక పూనిన స్త్రీ అని సామాన్యార్థం. స్త్రీ కుపిత కావడానికి భర్త తిరస్కారం ప్రధాన కారణం. భర్త దక్షిణ నాయకత్వ స్వభావం తనకు గిట్టక పోవడమూ కారణం. ఈ రెంటిని అన్నమయ్య శ్రీ వేంకటేశ్వర శతకంలో చూపించాడు.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం— 23 ప.

అలిమేలుమంగ వేంకటేశ్వరుని పట్ల అకారణంగా అలిగింది. ఆమె అలుకకు అర్థం లేదని చెలికత్తెలకు తెలుసు కనుక ముగ్ధా వర్ణనానికి సమ్మోహనంగా నాయికను అనునయించారు.

"పెనగకు మమ్ము చిమ్ము జిలిపించిన చూపుల గర్వరేఖ రా
జెనకకు మమ్ము తేఁజెమట చెక్కిలి నోయలమేలుమంగ నీ
ఘనుఁడు కళావినోది రతికాంత విలాస సహాస్రమూర్తి వ
ద్దని పోయెలిపై దిద్దరుల తాఁగులు నీ సతి వేంకటేశ్వరా!"[1]

పెనుగులాట వలన సంసారము వీధిన పడక తప్పదని హెచ్చరిక. గర్వరేఖ అనర్థాలకు దారితీస్తుందని రెండోసారి, నీ ఘనుడు కళావినోది అనడంలో స్వామి లీలా వినోదాలు స్మరణకు తెచ్చుకొమ్మని మూడవసారి హెచ్చరిక.

ఈ సారి శ్రీనివాసుడు అలమేలుమంగపై అలిగి వెళ్లాడు. తిరిగి రాకపోతాడని ఎదురుచూసి, రాకపోయే సరికి అలమేలుమంగ గుండె ఝల్లుమని ఆందోళనతో సహజంగా కన్నీళ్లు వచ్చాయి చూడండి –

1. శ్రీ వేంకటేశ్వర శతకం – 52 ప.

"తలంచిన గుండె జల్లుమను పుండెగు నేను సహింపనా
చెలువుండు రాడటంచు అలసినది వోయలమేలుమంగస
తొలకరి మించు నెమ్మనము తొయ్యలిఁ జూడక యెట్లు పోదునో
యలుగకు మన్న మానవిడు మైనను నన్నుసు వేంకటేశ్వరా!"[1]

మగవాళ్ళకి వీధుల వెంట తిరిగిరావడం సహజనైజం. కాని ~~ఈ~~ తిరుగుళ్ళు భార్యలకు నచ్చవు. అందునా పరాయి స్త్రీ విషయం అనుమానం వస్తే అసలు సహించరు. ఇలాంటి పరిస్థితే శ్రీనివాసుడికేర్పడింది చూడండి—

"ఎక్కడికేఁగి వచ్చితి రమేశ్వర నీ తను దివ్యగంధమే
చక్కని యింతి మేని దని సారెకు నీ యలమేలు మంగ నీ
చెక్కు గళంబు గోళ్ళవడిఁ జెఱ్ఱుచు నీ యలవాట్లు వేఁడుటల్
మక్కువ గల్గు కాంతలకు మర్మ రహస్యము వేంకటేశ్వరా!"[2]

—నీ శరీరం నుండి వచ్చే గంధపు వాసన ఏ చక్కని యింతి మేనిదని అలిమేలుమంగ శ్రీనివాసుణ్ణి ప్రశ్నించింది.

పద్మావతి దగ్గర చీవాట్లు శ్రీనివాసునికి తప్పినట్లే లక్ష్మి దగ్గర తప్పలేదు. దాన్ని అన్నమయ్య ఎలా

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం - 64.ప.

వర్ణించాడో చూడండి—

"అంబర మెల్లఁ జంద్రమయమై నరులెల్ల మదనాంకుశంబుల వెగ్గునే
బంచిన నేడపంచు సిరి పల్కిన నయ్యలమేలు మంగ వా
దంబుల యాన వెట్టితివి తమ్మి యుగళ్ళని నీకు బాయుటే
సెంబడ మాయె నెవ్వరికిఁ జెల్లవు రంతులు వేంకటేశ్వరా!"[1]

శిశువును ఏడిపిస్తే గాని ముద్దు రాదని లోకప్రసిద్ధి. ఏడిపించి ఎదుటి వ్యక్తిని లోగొనడం లౌకిక వ్యాపారం. ఇట్టివి శృంగార సన్నివేశాలలో రసవత్తరాలు. ఈ విషయాన్ని అన్నమయ్య శ్రీ వేంకటేశ్వరునితో ప్రతిపాదించి రమ్యచిత్రం నొకదానిని సాక్షాత్కరింప చేశాడు.

"చెలువంగిడుగాన దబ్బెదవు చేరిన దట్టెదు కౌగిలించినన్
గొలుచువలె నెన్నఁ జూపెదవు కోపము వద్దల మేలు మంగ నా
వెలిపించకనైనఁ దీర్చుమని వేడ్కల నీవు మనోజ లీలలన్
దలఁచి తలఁచి నింతి సూడుటలుఁ దత్తరి పాటులు వేంకటేశ్వరా!"[2]

1. శ్రీ వేంకటేశ్వర శతకం — 97 ప.

## 1.6 విరహ ప్రణయం :-

విరహం అంటే ఎడబాటు అని అర్థం. ఎడబాటు కొంతకాలం తరువాత ప్రేమను అధికం చేస్తుంది. ఈ శతకంలో అలమేలుమంగమ్మ విరహాన్ని తను వర్ణించాడు. విరహానికి లోనైన వ్యక్తికి అలంకారాలపైన మోజు తగ్గుతుంది. దాన్ని అన్నమయ్య కింది పద్యంలో వర్ణించాడు చూడండి.

"తలిరుమతల వీడెంబయ్యెనయుం దొడనెజారె మెలుంగు లెక్కలన్
బరవశ భావ మేర్పడమెం బాయక నీ వల మేలుమంగ నీ
వరునిం దలంచితో యనుచు వాసన మేనుల దీసకొమినుంక్
సరగున నీ లతాంగి కుప చారము సేతురు వేంకటేశ్వరా!"[1]

విరహంలో అలమేలుమంగ స్వామిని తలుచుకొంటూ దశావస్థలకు గురికావడాన్ని వర్ణించాడు.

"తలంచు గరంగు మై మఱచుం దన్నయమందును జిత్తజాగ్ని ని
వ్వల యుచు దూరు నుస్సురను వర్ణిలితో నలమేల మంగనీ
వలిగిన నంతనే కడుం బ్రియం బికనేమని చెప్పనేడు నో
కలిగిన ప్రేమ మింతయుం బ్రకాశము తోచెడు వేంకటేశ్వరా"[2]

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం – 91 ప.

ఇతరుడు ఆ దివ్య దంపతుల విరహంలో కీ. శృంగారాత్మక ప్రాధాన్యం ఉంది. జీవాత్మ, పరమాత్మ సన్నిధిని కోల్పోయి దానికై తపించడమే ఇతనిది విరహం.

నాయిక విరహావస్థకు గురి అయినప్పుడు నాయిక పరిస్థితి దినదినక గండమైనప్పుడు చెలికత్తెలు ఈ దురవస్థకు కారణమైన నాయకుని అభిశంసించడం సహజం. ఈ దృష్టితో అన్నమయ్య తానే చెలికత్తెగా —

"మా యలమేలుమంగ చలమా యలయించెదు మోసపోసిన న
దోయజ గంధి నీకు మతి తోడనె తక్కిన దుఃఖ నొప్పనా
చేయగ నేర్చు చేత ఇవె చేయుదు గాక లతాంత సాయకుం
డే యెడ జేయు వేదనల కిన్నియు దోడగు వేంకటేశ్వరా!"[1]

అని నాయకుని సున్నితంగా మందలించారు.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం — 78 ప.

## 1.7 వినోద ప్రణయం :-

ఇంటిపట్టున నూతన దంపతుల చేష్టలు వినోదాత్మకాలు. ఈ వినోదప్రణయంలో భార్యా, భర్తల అనురాగం, అనుకూల దాంపత్యం కన్పిస్తాయి. వినోదం చెందిన దృష్టా నూతన దంపతులకే కాకుండా ఇంటిల్లిపాదికీ మనోరంజకం. అన్నమయ్య ఇట్టి దృశ్యాలను ఎన్నింటినో 'శ్రీ వేంకటేశ్వరశతకం'లో వర్ణించాడు. వానిలో భోజనసమయం, ఆటలు, తాంబూలమియ్యడాలు చెప్పుకోదగినవి. ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో తన మనస్సులోని మాటలను పతికి చెప్పుకొనేందుకు భోజన సమయం, శయ్యాసమాగమం మాత్రమే సాధ్యం. కనుక అన్నమయ్య ఆరగింపులకు ప్రాధాన్యం ఇచ్చాడు. ఆరంగింపు సమయాన్ని —

"నిండిన పంచ దారలును నేతులుఁ దేనెలుఁ గమ్మఁగాఁ గఁడా
లించిన కూరలన్ బరిమళించగ నయ్యల మేలు మంగ వ
డ్డించిన నిర్మలాన్నములు డెంద మెలర్పఁగ నారగింతు నీ
మించిన దేయు చేతులను మేలవు లాడుచు వేంకటేశ్వరా!"[1]

అని వర్ణించాడు. డెంద మెలర్పగ నారగించడం అంటే హృదయం

1. శ్రీ వేంకటేశ్వర శతకం — 16 ప.

నిండిన ఇల్లాలే కారణం. ఇది రాజువారి నోట. ముంగిటగల ఇల్లాల్లో కులనారి వంట తీరుతెన్నులను అన్నమయ్య వర్ణించాడు చూడండి —

"అరిసెలు నూనె బూరియలు కాగులు చక్కెర మండిగల్ వడల్
బురుడులు పాల మండిగ లప్పాలము లయ్యల మేలుమంగ నీ
కరుదుగా విందు పెట్టు పరమాన్న చయంబులు సూపకోటియున్
నిరతి వి నిర్మలాన్నములు నేతులు సోనలు వెంకటేశ్వరా!"[1]

అరిసెలు, నూనె బూరెలు, కాగులు, వడలు, పాలమండిగలు, పరమాన్న చయములు కొండమీద శ్రీవారికి నివేదనం చేసే ప్రసాదాన్ని పేర్కొనడం ఇక్కడ మరో విశేషం.

భోజనానంతరం భుక్తాయాసంలో తూగుటుయ్యాల ఊగడం నాడు సహజం. వైష్ణవుల వివాహపు తంతుల్లో ఊయల ఊగడం ప్రధానమైన దేశీయ భాగం. అంతేకాక స్వామి నిత్యపూజా కైంకర్యంలో, ఏకాంత సేవలో ఊయల అమరిక ఒక భాగం. వీటన్నింటిని సమన్వయించుకొని అన్నమయ్య కింది పద్యంలో

---

1. శ్రీ వెంకటేశ్వర శతకం - 50 ప.

"ఒప్పగు తూగు టుయ్యాలల నూగుచు నీ పదాలు పాడగా!
నప్పుడు కౌగిటు నృత్యము నాటకటి పెల్లున నప్పళించుచున్
తెప్పల నవ్వులతో మనసు టెచ్చలతో నలిగన్నా లొత్తుచున్
చెప్పల దేల సాక్షిమిది దేవ రహస్యము వేంకటేశ్వరా!"[1]

- అని ఎంతో సహజంగా వర్ణించాడు.

"బిలిపగు మీ విహారగతి లప్పున బట్టెల బిళ్ళ తీపుల
చ్చెరువుగ బిళ్ళ కోటలు ప్రసిద్ధిగ నయ్యల మేలమంగకున్
మెఱుపుటు ముచ్చటల రతుల మొక్కలు దక్కులు వచ్చవచ్చి మీ
చెఱు నగవ్వుం బ్రమోదములు చెక్కుల వోకుటల వేంకటేశ్వరా!"[2]

- పై పద్యంలో అన్నమయ్య బిళ్ళ తీగెలు, బిళ్ళ కోటులన్ ఆటను అలమేలుమంగా, శ్రీనివాసులు ఆనందంతో ఆడుకోవడాన్ని చక్కగా వర్ణించాడు.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం – 46 ప.
2. " " 58 ప.

## 1.8 సంభోగ ప్రణయం :-

రతిస్థాయికి దారితీసే ప్రణయ సన్నివేశాలన్నీ ఇందులో చేరుతాయి. సంభోగ ప్రణయం మానసిక, శారీరక ప్రసందాలని రెండు అంశాలుగా ఉంటుంది. అన్నమయ్య ఈ రెంటింటినీ 'శ్రీ వేంకటేశ్వర శతకం'లో వర్ణించాడు.

"ఓ యలసంబులా నడపులా కామగ్రేవల ముద్దు చూపులా
యా యెల నవ్వు మాటల ప్రియంబులు నీ కలమేలు మంగ నీ
మాయలో ప్రాణవల్లభుని మక్కివ చేతలా చెప్పమంగలే
బ్రాయపు నీ సతిఃజెలల పల్కిరి పల్కెలు వేంకటేశ్వరా!"[1]

అని స్వామి భక్తితో సంభోగాను రక్తిని సూచించాడు.

"చెదరిన చిన్ని లేఁగురులు చెక్కిన జాలిగ ముద్దు మోముతో
వదలిన కొప్పుతోడ విడువాలిక కన్నులు నిగ్గు దేలఁగా
నుదుటున నిన్నుఁ గూడి మహిమోన్నతితో నలమేలు మంగ నీ
యెదుట సరోజ సంపదల నేగతి నుండెనో వేంకటేశ్వరా!

అనే పద్యంలో అన్నమయ్య అలమేలు మంగ సంభోగాను రక్తిని ప్రదర్శించాడు.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం - 9 ప.
2. " " - 13 ప.

"దర్పక రాజ్యసంపదలు తన్మయ కోటులు రాగిలోక సం
తర్పణముల్ లతాధరసుధా పరిధానము లాసనప్రతుల్
కర్పుర గంధ సౌఖ్యములు గ్రక్కున శ్రీయలమేలు మంగకున్
వర్ణ్యుడు దేహసంగతుల మర్మపు చేతలు వేంకటేశ్వరా!"[1]

అని అనడం అనంత ఆనందానికి చరమసీమ ఔతుందనవచ్చు.

అలమేలు మంగ వేంకటేశ్వరుల కలయిక జీవాత్మ పరమాత్మల కలయిక లాంటిది. జీవుడు పరమాత్మను చేరడానికి తపించినట్లు పరమాత్ముడు కూడా భక్తుల కొరకు జీవాత్మల కొరకు తపించడం భక్తి అభిమతం. ఈ తపనలో నిరీక్షణ, వియోగాలు ఎదురైనప్పటికీ చివరికి కలయిక చరమావస్థ ఔతుంది. భౌతిక దృష్టిలో జీవాత్మ పరమాత్మలకు భేదం. కాని అలౌకిక దృష్టిలో రెండూ ఒకటే. కనుక అన్నమయ్య అలమేలుమంగ శ్రీనివాసులకు అభేదం కల్పిస్తూ ప్రస్తావించాడు.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం – 96 ప.

"ఆతఁడె నీవు నీ వనఁగ నాతఁడు నీపలుకే తలపఁగాం
నాత్మని పల్కె నీ హృదయ మాతఁడె పో యలమేలు మంగ నీ"[1]

"ఓ యలమేలు మంగ యిది యొక్కటి పో జగదేక భర్తకున్
బాయని నీకునుం గడమ ప్రాణము నేకమాయె నీ
కాయము కాయముం గలసె గౌఁగిట కాఙ్క్ష యటంచు నీ సఖిన్"[2]

"సరి నలమేలు మంగకును జక్కిని మీకును మీకు మీకులో
నరుదుగ నేకత స్ఫురణ నమ్మెడు వోయిలె రొక్క రొక్కరున్"[3]
అని ఏకత్వ మాపాదించాడు.

పై విధంగా 'వేంకటేశ్వర శతకం' లోని ఇతివృత్తాన్ని సంగ్రహంగా వివరించడమైనది.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం — 17 ప.
2. శ్రీ వేంకటేశ్వర శతకం — 76 ప.
3. శ్రీ వేంకటేశ్వర శతకం — 72 ప.

రెండో ప్రకరణం

# శ్రీవేంకటేశ్వర శతకంలోని కవితారీతులు

# శ్రీ వేంకటేశ్వర శతకం లోని కవితా రీతులు

"నానృషిః కురుతే కావ్యమ్"

ఋషికానివాడు కావ్యం రాయలేడు. "అపారే కావ్యసంసారే కవిరేవ ప్రజాపతిః" అపారమైన కావ్య సంసారానికి కవే బ్రహ్మ. పంచభూతాలు సహాయంతో బ్రహ్మ ప్రపంచాన్ని సృష్టిస్తాడు. అలాగే వస్తువర్ణన, పాత్రచిత్రణ, రసపోషణం, భావ ప్రకటనం, శబ్ద ప్రయోగం అనే పంచభూతాలతో కవి కావ్య ప్రపంచాన్ని సృష్టిస్తాడు.

అన్నమయ్య శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తుడు. భక్తి తో 'శృంగార ఆధ్యాత్మిక సంకీర్తనలు', 'శృంగార మంజరి', 'ద్విపద రామాయణము', 'పన్నెండు శతకాలు', 'వేంకటాచల మహాత్మ్యం', 'సంకీర్తన లక్షణం', రచించి వేంకటేశ్వర స్వామికి అంకితమిచ్చాడు. 'శృంగార మంజరి', 'శ్రీ వేంకటేశ్వర శతకం', 'శృంగార ఆధ్యాత్మిక సంకీర్తనలు'-32 వేలు

మాత్రమే ప్రకటించబడినవి.

శ్రీ వేంకటేశ్వర శతకంలోని

కవితా రీతుల్ని 1. కృత్యాది 2. ఛందస్సు 3. రసరామణీయకత 4. అలంకారాలు 5. వర్ణనలు 6. ఆత్మీయత 7. జాతీయాలు పలుకుబడులు 8. పద ప్రయోగాలు అనే అంశాలుగా వింగడించి ఈ ప్రకరణంలో పరిశీలించటమైంది.

2.1. శ్రీకారం :- కావ్యారంభంలో ఆద్యక్షరం, ఆదిగణం మంగళదాయకంగా ప్రయోగించాలని ప్రాచీనాంధ్ర లాక్షణికులు చెప్పారు. శ్రీకారం ప్రయోగం శుభదాయకమని విశ్వసించారు. కావ్యాదిని శ్రీకారంతో నిలిపిన సకల దోషాలు తొలగి శ్రేయస్కరమౌతుందని అప్పకవి శ్రీకార ప్రభావాన్ని

"వేదముల కెల్ల నోంకారమాదియైన
కరణిఁ గృతులకు నెల్ల శ్రీకారమాది
గానఁ గవివరులెల్లను దానిఁ దక్క
నితర వర్ణంబు లిడరు సత్కృతుల మొదల"[1]

అని తెల్పారు.

---

1. అప్పకవీయము - 354 ప. పుట 114.

అన్నమయ్య 'శ్రీ వేంకటేశ్వర శతకాన్ని' శ్రీ కారంతో ప్రారంభించాడు.

"
శ్రీసతి నిల జాంబవతి శ్రీయమునాసతి సత్యభామ గాం
త్రీసతి రుక్మిణీ రమణిదేవి యులాసతి వీరలందఱున్
జేసిన సేవ చేసెదను జేకొను శ్రీయలమేలుమంగ నీ
మూసిన ముత్యమై మురవు ముంగిటఁ జెంగలు వేంకటేశ్వరా![1]

గణాల్లో మ, భ, స, త గణాలు శుభదాయకాలు. అన్నమయ్య ఈ శతకాన్ని 'భ' గణంతో ప్రారంభించాడు.

2.2 ఛందస్సు :- పాదాది నియమం గల పద్య లక్షణాన్ని గూర్చి చెప్పేది ఛందస్సు. భావాలెంత ఉన్నతాలో దానిని అందమైన రీతిలో వ్యక్తం చేయడానికి ఉపయోగించే ఛందస్సు అంతే ఉత్కృష్టమైంది. వేద ప్రతిష్ఠకు, ప్రఖ్యాతికి సాధనం ఛందస్సు. ఛందోవేత్త కానివాడు కావ్యవేత్త కాజాలడని ఛందశ్శాస్త్రజ్ఞుల అభిప్రాయం. ప్రతిభాశాలురైన కవులు తెలుగు మంచి కావ్యాలను రచించారు. సందర్భ శుద్ధిగ పద్యాన్ని కూర్చి

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం - 1 ప.

వైవిధ్యాన్ని, వైచిత్రిని కలబరుస్తూ పద్య శిల్పానికి కవులు వినూత్న శోభను సంతరించారు. ఈ కోవలోని వాడే అన్నమయ్య. 'శ్రీ వేంకటేశ్వర శతకం'లో ఉత్పలమాల, చంపకమాలలను ప్రయోగించాడు. ఇందులో ఉత్పలమాలలు 54, చంపక మాలలు 46 ఉన్నాయి. పూజకు పుష్పాలు ప్రధానం కావడం చేత పుష్పానివైన వృత్తాల్ని వాడటం అన్వర్థం.

"కన్నెర మీటి మీటి పులకించి తలంచి మనోజ్ఞ లీలఁ గా
నున్న తెలుంగు నెచ్చెలులు కోర్కులఁ జెప్పఁగ బూనుఁ జెప్పరా
కన్నవ సిగ్గుతో నలరు నల్లన శ్రీ యలమేలు మంగ స్త్రీ
వన్నెల సేఁత లెట్టితివో సంవాళము లెట్టివో వేంకటేశ్వరా!"[1]

"సరసిజ సంభవాది దివిజ ప్రకరంబుల సంపదల్ సువి
స్తరములు గాఁగఁ గన్గొనలఁ జెల్లెడు శ్రీయలమేలు మంగనీ
తరుణి యుదరంబునఁ జెనఁగ దన్నియ మందెడునీకు బ్రాంతియే
పరమ పద ప్రభుత్వమున నపార మహాత్త్వము వేంకటేశ్వరా!"[2]

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం – 10 ప.
2 " " – 11 ప.

అన్నమయ్య 'శ్రీ వేంకటేశ్వర శతకం'లో యతి విశేషాల కంటె ప్రాస విశేషాల కంటె ప్రాస విశేషాలే మెండుగ కన్పిస్తున్నాయి. వాని లో ముఖ్యంగా లఘు 'య'కార ప్రాస. ఉదాహరణానికి :-

"శ్రీ యలసంబులౌ నడపులౌ కనుఁగెవల ముద్దు చూపులౌ
యా మెల నవ్వు మాటల ప్రియంబులు నీ కలమేలు మంగనీ
మాయలౌ ప్రాణవల్లభుని మక్కువ చేఁతలౌ చెప్పు మంచులే
బాయవు నీ సతిం జెలులు పల్కిరి పల్కులు వేంకటేశ్వరా!"[1]

"శ్రీ యలమేలు మంగ మణిహేమ కటీరశనా కలాపముల్
రాయఁగ రాలుఁబైఁడి పొడిరంతులు మీటిన వజ్రపుం బొడిన్
శ్రీ యలరారు కొప్పునఁ బ్రసిద్ధగ రాలెడు కమ్మ పుప్పొడిన్
నీ యనుఁగుం గవుగిటికి నిచ్చె వసంతము వేంకటేశ్వరా!"[2]

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం - ౯ప.
2. " " - ౭౫ప.

"శ్రీ యలమేలు మంగ కమలాననయుం గలువార నేత్రయుం
బాయక తోనవై వెలిఁగుఁ బద్మ హిరణ్యాక్షము (జంద) నేత్రమున్
సోయగ లీలం మించు నెడు చూచినఁ బొందిక నెద్దె నిద్ర నీ
కే యెడ మేల్కొనంగఁ దటి యెయ్యది చూడగ వేంకటేశ్వరా!"[1]

"ఓ యలమేలు మంగ యిది యొకట్టేటి పో జగదేక భర్తకున్
బాయని నీకునుం గడమ ప్రాణము నేకమాయె నీ
కాయము కాయముం గవిసెఁ గౌఁగిట కాంక్షయటంచు నీసతిన్
బ్రాయము నిండు జవ్వనముఁ బల్లటి యెత్తరా వెంకటేశ్వరా!"[2]

"మాయల మేలు మంగ చలమాయలయుంచెద వెంతసేసినన్
దోయజ గంధి నీకు మతి తోడనె తక్కిన దల్కె నొప్పునా
చేయఁగ నేర్చు చేఁత లివె చేయుదు గాక లతాంత సాయకుం
డే యెడఁ జేయు వేదనల కిన్నియు దోడగు వేంకటేశ్వరా!"[3]

పై పద్యాల పాదాలన్నింటి లఘు 'య'కార ప్రాస ఉంది.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం – 65 ప.
2. " " – 76 ప.
3. " " – 58 ప.

ii. ర- ఱ ప్రాస :-

"ఒఱపగు మీ విపరీతమే లప్పున బట్టెలు బిల్ల టెక్కుల
చెఱువుగ బిల్ల కోటులు ప్రసిద్ధిగ నయ్యెల మేలు మంగకున్
మెఱుపులు ముచ్చటలే రతుల మెఱుకులెఱుఁ దక్కులు వచ్చివచ్చి మీ
నెఱు నగవుం బ్రమోదములు చెక్కిలి వాక్కులు వేంకటేశ్వరా!"[1]

iii. ళ- ల ప్రాస :-

"ఘళఘళ మించు కన్నుఁగవ తమ్ములు మిమ్ములఁ జూపుచిమ్మినన్
గళవళ మందకుండు దురె గ్రక్కున శ్రీయలమేలు మంగకున్
సళవుల నవ్వుఁ గొంత నను సారసల గర్వముఁ గొంత నవ్వుగా
కెలపులఁ గొంత కొంత పుల కింతలు వేంకటేశ్వరా!"[2]

పై పద్యంలో అన్నమయ్య ళ- లకు ప్రాసమైత్రిని పాటించాడు.

అన్నమయ్య 'శ్రీవేంకటేశ్వర శతకం'లో పై విధాలైన ప్రాస విశేషాలు కన్పిస్తున్నాయి.

1. శ్రీ వేంకటేశ్వర శతకం – 58ప.
2. " " – 95ప.

## 2.3 రసరామణీయకత :-

"నహిరసాదృతే కశ్చిదర్థః ప్రవర్తత ఇతి తత్ర
విభావానుభావ వ్యభిచారి సంయోగాద్రస నిష్పత్తిః"
అని భరతుని మాట. సాధారణంగా శతకాలు భక్తి రస ప్రధానాలు. అన్నమయ్య 'శ్రీ వేంకటేశ్వర శతకం' భక్తి శృంగార రసభరితం.

i. శృంగార రసం :- శృంగారాన్ని రసరాజంగ కావ్యాలంకారికులు పేర్కొన్నారు.

సంభోగ విషయ సంబంధమైన ఇచ్ఛా విశేషాన్ని 'రతి' అంటారు. రతి శృంగారానికి స్థాయి భావం.

శృంగార రసానికి నాయికానాయకులు ఆలంబన విభావాలు. వారి రూప యౌవనాలు, హావభావాది చేష్టలు. అలంకారాలు మలయానిలాదులు ఉద్దీపన విభావాలు. అశ్రు వైస్వర్యాదులు సాత్త్విక భావాలు. త్రాసాదులు వ్యభిచారి భావాలు. వీటి అన్నిటి కలయిక వల్ల స్థాయి భావం పరిపుష్టమై రసంగా పరిణమిస్తుంది.

శృంగారానికి మొదటి మెట్టు సౌందర్యం.

స్త్రీ పురుషులిద్దరికీ ఆకర్షణ కలగడం ప్రధాన కారణం సౌందర్యమే. 'శ్రీ వేంకటేశ్వర శతకం'లో నాయికానాయకుల మధ్య ఆకర్షణ కలిగేందుకు రూప సౌందర్యమే కారణమని భావింపచేశారు అన్నమయ్య. అలమేలు మంగ రూప సౌందర్యాన్ని వర్ణిస్తున్నారు చూడండి -

"ఓ లతాంగి! యో కలికి! యో యెలజవ్వని! యో వధూటి
గోల మెఱుంగు జూపు కనుగోనల నో యలమేలు మంగ"[1]

"పక్ష్మల నేత్ర యో చిలుక పల్కుల కల్కి సరోజవల్లి యో
లక్ష్మి లతాంగి యో బవర కలావతి యో యలమేలు మంగ"[2]

"ఓ కమనీయ కంబుముఖి యో వలరాయుని తల్లి యోసుధాం
సైకత బాంతరీ జఘన చక్రిణి యో యలమేలు మంగ"[3]

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం – 5ప.
2. " " – 19ప.
3. " " – 36ప.

అని అనేక రకాల పదచిత్రాలతో పద్మావతి రూప సౌందర్యాన్ని వర్ణించారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి స్వరూప సౌందర్యాన్ని

"ఇతడుల మేలు మంగ విభుడీతడే లోకలశాబ్ధి కన్యకున్
సతతముఁ జిత్తమిచ్చిన రసజ్ఞుడు ప్రాజ్ఞుడు సర్వవైభవో
న్నతుడు రమాసతి ప్రియుడు నందక శార్ఙధరుండటంచుని
న్నతివలు మెచ్చి మెచ్చి కొని యాడుచు రెప్పుడు వేంకటేశ్వరా!"[1]

అని వర్ణించారు.

సంభోగ శృంగారంలో మానసిక, శారీరక ఆనందాలు అనే రెండంశాలుంటాయి. వీటిని రెంటిని అన్నమయ్య 'శ్రీ వేంకటేశ్వర శతకం' లో వర్ణించారు.

"బిగువుల సంబులూరం సరసంపులా కొసరుగ్రేపుల ముద్దుచూపులుం
యా యెల నవ్వు మాటల ప్రియంబులు నీ కూటమేలు పూగన్"[2]

అను పద్యంలో సంభోగస్మరక్రీడ సూచించారు.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం – 77 ప.
2. " " – 9 ప.

"చెదరిన చిన్ని తేఁగురులు చెక్కున జాఱఁగ ముద్దు సొగసుతో
వదలిన కొప్పుతోడ నిదురవాలిక కన్నులు నిగ్గుదేలఁగా
నుదుటున నిన్నుఁ గూడి మహిమోన్నతితో నలమేలు మంగ నీ
యెదుట మనోజ సంపదల నేగతి నుండెనొ వేంకటేశ్వరా!"[1]

అని అలమేలు మంగమ్మ సంభోగాను రక్తిని సూచించారు.

"కిల కిల నవ్వు నవ్వి యతుల కింబిలిత మురలి సుధారసంబు నీ
పలుకుల తేనెలన్ విభునిఁ బట్టము గట్టితి నీదు కౌఁగిఁటన్
వలదని చెప్పినన్ వినవు వద్దు సుమీ యలమేలు మంగ నీ
కెలవుల టెంచు నెచ్చెలులు కీర్తన సేతురు వేంకటేశ్వరా!"[2]

"మానవతీ శిరోమణికి మంజులవాణికి తేనియల్
కానిక యిచ్చినాఁడవట కౌఁగిట నాయలమేలు మంగకున్
మీన చకోర నేత్రి నిను మెచ్చి ముదంబునఁ గౌఁగిలించి నీ
పానుపు మీఁది చేఁతలని పచ్చి తలంపులు వేంకటేశ్వరా!"[3]

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం - 13 ప.
2. " " - 3 ప.
3. " " - 94 ప.

పై రెండు పద్యాలు శృంగార రసపోషణకు ఉత్కృష్టమైన మచ్చుతునకలుగ వచ్చు. ఈ రెండు పద్యాల్లోనూ అలమేలు మంగా శ్రీనివాసుల సంభోగానురక్తిని అన్నమయ్య సూచించారు.

అలమేలు మంగా శ్రీనివాసుల ప్రణయ రహస్యాలు క్రింది పద్యంలో వర్ణితం.

"పతి నలమేలు మంగకును జక్కని మీకును మీకు మీరుగా
నరుదగ నేకత స్మరణ నమ్మెదు పోలితి రొక్కరొక్కరున్
ఇరువురు నింక నేటి తెలివెక్కుడి నేరుపు లేటి సైరణల్
గిరపుల పుబ్బె మేనంబుల కింతలు వింతలు వేంకటేశ్వరా!"[1]

ఇవే కాకుండా అన్నమయ్య విభావ అనుభావ, సాత్త్విక, వ్యభిచారి భావాలు ఈ క్రింది విధంగా వివరించారు.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం — 72 ప.

(ii) విభావం :- రతి మొదలైన భావాలు దేనిచేత ఆస్వాదింపబడుతాయో అవి విభావాలు. ఇవి ఆలంబన విభావం, ఉద్దీపన భావం అని రెండు రకాలు.

(అ) ఆలంబన విభావం :- శృంగార రసస్థాయి భావమైన రతికి నాయికా నాయకులు ఆలంబన విభావం. ఆలంబన విభావం మనస్సుకు సంబంధించినది. ఏ నాయికా నాయకుల వల్ల రసావిర్భావం కలుగుతుందో ఆ నాయికా నాయకులు ఆలంబన విభావాలు.

ఉదాహరణకి -

"చక్కెర బొమ్మ చెక్కులనె సొనలు పట్టిన పుష్పటమ్మెలా
గ్రుక్కిన జవ్వనంబు పెనుగుబ్బల శ్రీ యలమేలు మంగనీ
యక్కునఁ జేర్చి పట్టు సకలాధిప స్వామునీకు నచ్చెఁగా
చెక్కిన లంబు కందువల యింపుల సొంపుల వేంకటేశ్వరా!"[1]

పై పద్యంలో అన్నమయ్య అలమేలు మంగను చక్కెర బొమ్మగాను, ఆ చెక్కులు సొనలు పట్టిన పుష్పటమ్మెలుగాను.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం - 59 ప.

వర్ణించి, ఇంపు సొంపులు కలిగిన వేంకటేశ్వరునికి ఆమె నచ్చినదని వర్ణించడంలో ఆలంబన విభావం కన్పిస్తుంది.

2. ఉద్దీపన విభావం :- నాయికా నాయకుల యవ్వనం, అలంకారాలు, చేష్టలు, - ఈ మూడు ఉద్దీపన విభావాలు. చంద్రుడు మన్మథుడు, మలయానిలాదులు తటస్థ విభావం.

1. ప్రాయం :- నాయికా నాయకుల యవ్వనాన్ని గూర్చి చెప్పడం. ఉదాహరణకు -

"ఓ యలసంబు లా నడపులా కానుగ్రేవల ముద్దు చూపులా
యా యెల నవ్వుమాటల ప్రియంబులు నీకలమేలు మంగ నీ
మాయలో ప్రాణ వల్లభుని మక్కువ చేతలో చెప్పు మంచు తే
జాయపు సేత చెట్టినో సంపాళము చెట్టినో వేంకటేశ్వరా!"[1]

పై పద్యంలో అన్నమయ్య అలిమేలు మంగ మందయానాన్ని, ముద్దుచూపుల్ని, మనోహరమైన నవ్వుల్ని ప్రియమాటల్ని వర్ణిస్తూ ఆమె లేత యవ్వనాన్ని చాటి చెప్పాడు.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం - 9ప.

2. సౌమ్యం :- నాయికా నాయకులు ఆభరణాలు ధరించడం.

"కాంచన రత్న సూత్న కటకంబులు సందుల దండలన్ ప్రభల్
ముంచిన ముఖిలావళులు ప్రేయగ నవ్వుల మేలు మంగ"
(౫౨ వ పద్యం)

ఈ పద్యంలో అలిమేలు మంగ బంగారు ఆభరణాలు, రత్నాభరణాలు ధరించి వేంకటేశ్వరుని కోరినట్లు వర్ణించబడినది.

3. చేష్ట :- నాయికా నాయకులు తమ శరీరావయవాల కదలిక వల్ల తమ ప్రియులకు తమ భావాల్ని వెల్లడి చేయడం చేష్ట.

"కిలకిల నవ్వు నవ్వి తల కిలకించిలి మంచి సుధారసంబునీ
పలుకుల తేనెలన్ విభుని బట్టము గట్టెలి నీదు కౌగిటన్"

పై పద్యంలో అన్నమయ్య అలమేలు మంగ కిలకిల నవ్వులు నవ్వి అమృతం చిందించే చూపులు చూసి తేనెలొలుకు మాటలు మాట్లాడి వేంకటేశ్వరుణ్ణి మెప్పించి తన కౌగిట అతనికి పట్టము గట్టినది వర్ణించడంలో చేష్ట చెప్పబడింది.

c. <u>తత్పుష్ట విభావం</u> :- నాయికా నాయకులకి ఉద్దీపన విభావంగా మన్మధాదులు వర్ణింపబడుతుం.

ఉదాహరణకి -

"కలికెదుట పంచబాణులుఁ గోయిల కూతల గుండె ఝల్లనన్
జెలవయు గల్గు రంకెలను జెంగట శ్రీయలమేలు మంగకో
విల కలనాద కోయిల చవిం బచరింపగ నెట్టులోర్తువో"
(61 వ ప.)

పై పద్యంలో అలమేలు మంగ గుండె కోయిల మధురమైన కూతలకి ఝల్లనినట్లు వర్ణించబడినది.

iii. <u>అనుభావం</u> :- విభావం చేత రసం ఉత్పన్నమైన తరువాత కలిగే కటాక్షం మొదలైనవి అనుభావాలు.

ఉదాహరణకి -

"లోల విలోల నేత్రకుఁ దళుకుఁగిన తెప్పలు వంచి యెత్తిసన
మేలిమిఁ జేకుఁ గేటుద్దవుల మేలములై యలమేలు మంగకున్
సీల పయోద బృందు రుచు నిగ్గ తటిల్లతలే యటుంచును
న్నీల నిమీల నంబులకే మెత్తవు నీవును వేంకటేశ్వరా!"[1]

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం - 18 వ ప.

పై పద్యంలో అన్నమయ్య అలిమేలు మంగ శ్రీ వేంకటేశ్వరుని చూచీ చూడని చూపులు చూపినదని అన్నమయ్య వర్ణించాడు.

iv. సాత్త్విక భావాలు :- మనస్సుని సత్త్వం అంటారు. మనస్సులో పుట్టే భావాలు సాత్త్విక భావాలు. ఇవి శరీరంపై కార్య రూపంలో కన్పించటంచేత అనుభావాలే అయినా సత్త్వం నుండి పుట్టినవి. కాబట్టి సాత్త్వికాలు. ఇవి స్తంభము, ప్రళయము, అశ్రువు, స్వేదము, వైస్వర్యము, రోమాంచము, కంపము, వివర్ణత. అన్నమయ్య సాత్త్విక భావాల్ని ఈ శతకంలో చెప్పాడు. ఉదాహరణకు –

"ధళధళ మించు కన్నుఁగవ తమ్ములు చిమ్ములఁ జూపు చిమ్మినన్
గళవళ మందకుండు దొరకెక్కిన శ్రీ యలమేలు మంగకున్
పులకలు నవ్వుఁ గొంత నను బోకలు గర్వముఁ గొంత నవ్వగా
తెలుపుల, గొంత కొంత పులకింతలు వేంకటేశ్వరా!"[1]

పై పద్యంలో అన్నమయ్య అలిమేలు మంగ వేంకటేశ్వరుణ్ణి ధళధళమనే చూపులతో చూసె నప్పుడు వేంకటేశ్వరుడు.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం – 95 పద్య.

గళవక ఘటనాన్ని గమనించిన అలిమేలు మంగకు గర్వయుతాలైన (?), పులకాంకితులు కలిగాయని వ్యక్తించుటను బట్టి రోమాంచమనే సాత్త్విక భావం ఇక్కడ కన్పిస్తుంది.

వ్యభిచారి భావాలు :-

విభావ, అనుభావ, సాత్త్విక భావాలకన్నా ఎక్కువ రసానుగుణంగా చరించేవి వ్యభిచారి భావాలు. వీటినే సంచారీ భావాలు అని కూడా అంటారు. ఇవి నిర్వేదము, శ్రమ, దైన్యము, జాడ్యము, మొదలగునవి 33 రకములుగా ఉన్నాయి. అన్నమయ్య వీటిని తన పద్యాల్లో చూపాడు.

ఉదాహరణకు -

"తలచు గరంగు మై మఱచు దన్నియ మందును జిత్తజార్తి ని
ష్ఫలయుచు దూరు నుస్సురను నర్మిలితో నలమేలు మంగ నీ
వలిగిన నంతనే కడు బ్రియంబుగ నేమని చెప్పనేడు నీ
కలిగిన ప్రేమ యెంతయు బ్రకాశము జేసెదు వేంకటేశ్వరా!"[1]

ఈ పద్యంలో వ్యభిచారి భావాలైన గ్లాని, జాడ్యము, ఆవేగము

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం — 15వ ప.

మొదలగునవి వర్ణించబడ్డాయి.

ఈ విధంగా అన్నమయ్య ఈ శతకంలో విభావ, అనుభావ, సాత్త్విక, సంచారి భావాల్ని చూపించాడు.

2.4. అలంకారాలు :- శరీరం సౌందర్యవంతంగా ఉండాలంటే అలంకారాలు అవసరం. మన శరీరానికి అలంకారాలు ఏ విధంగా అందాన్ని సమకూరుస్తాయో అదే విధంగా కవిత్వానికి అలంకారాలు అందం తెస్తాయి. ఇవి ప్రధానంగా అర్థాలంకారాలు, శబ్దాలంకారాలు అని రెండు రకాలు. సహజసిద్ధమైన సౌందర్యాన్ని వర్ణించేందుకు అలంకారాలు పనికివస్తాయి. అందువలన కవులు తమతమ కవిత్వంలో పరిమితమైన అలంకారాలను మాత్రమే ప్రయోగించి తమ కావ్యకన్యకలను శోభాయమానంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తారు.

దండి అలంకారాలను 34 అని, మమ్మటుడు 59 అనీ, విద్యానాథుడు 60 అని

చంద్రాలోక కర్త 101 అని అభిప్రాయ పడ్డారు.

సంస్కృతాంధ్ర భాషా నిష్ణాతుడైన అన్నమయ్య తన రచనల్లో ఎన్నో అలంకారాల్ని వాడాడు.

(1) శబ్దాలంకారాలు :- శబ్దాన్ని ఆశ్రయించేవి శబ్దాలంకారాలు. శ్రవణ సుఖాన్ని కలిగించే శబ్దాల పొందిక కావ్య శోభకు మూలం. 'శ్రీ వేంకటేశ్వర శతకం'లో శబ్దాలంకారాలు కొన్నిచూద్దాం.

2. వృత్త్యానుప్రాస :- ఒకే అక్షరం అనేకసార్లు ఆవృత్తమైతే అది వృత్త్యానుప్రాస అలంకారం.

"చక్కని తల్లికిన్ నవ రసంబుల వెల్లికిఁ బుష్పవల్లికిం
జక్కని మోవి ముత్తియపుఁ జల్లికి శ్రీ యలమేలు మంగకున్
జెక్కులు మించు టద్దములు చేతులు కొత్తవుటుంగుఁ దీగలం
క్రిక్కిరి గుబ్బలే పసిఁడి కిన్నెర కాయలు వేంకటేశ్వరా!"[1]

పై పద్యంలో 'ల' కార 'క' కారాలు అనేక సార్లు ఆవృత్తమైనాయి.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం — 49 ప.

"తొలకరి మించు తొయ్యలి వధూమణి చక్కని తల్లి మానినీ
తిలకము దేవదేవుని సతీమణి యో యలమేలు మంగ నీ
సొలపుల చూపులే విభుని చూపుల విందులటంచు నెచ్చెలుల్
పలుకఁగ నిన్నుఁ జూచి నగుఁబైకొని నీసతి వేంకటేశ్వరా!"[1]

"లోల విలోల నేత్రకుఁ దళుకుల్గన చెప్పలు వంటి యెత్తినన్
మేలిమిఁ జెక్కుటద్దముల మేలమ్మౌ యలమేలు మంగకున్
నీల పయోద బృందములు నిగ్గు తటిల్లత యటంచు న
న్నీల నిమీల నంబుజకె మెత్తవు నీవును వేంకటేశ్వరా!"[2]

పై రెండు పద్యాల్లో 'ల'కారం అనేక సార్లు ఆవృత్తమైనది.

6. ద్విప్రాసము :- రెండు అక్షరాలను ప్రాసలో వుంచి చెప్పేది ద్విప్రాసం. ఇందులో వ్యంజనానికే ప్రాధాన్యం. స్వరం భేదిస్తినా దోషముండదు.

"నించిన పంచదారలును నేతులుఁ దేనెలుఁ గమ్మగాఁ గఁదా
లించిన కూరలున్ బరిమళించగ నయ్యలమేలు మంగ

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం — 14 ప.
2. " " — 18 ప.

వడ్డించిన సర్వాన్నపానములు రెండు మోర్లుగ నారగింపు నీ
మించిన దేవి చేతులను మేలము లాడుచు వేంకటేశ్వరా!"[1]

ii. అర్థాలంకారాలు :- అర్థానికి సంబంధించినవి అర్థాలంకారాలు. 'శ్రీ వేంకటేశ్వర శతకం'లో అర్థాలంకారాలు ఈ విధంగా ఉన్నాయి.

అ) ఉదాత్తాలంకారం :- ప్రశంసార్హమైన సృష్టిని అభివర్ణించడమే ఉదాత్తాలంకారం. 'శ్రీ వేంకటేశ్వర శతకం'లో ఉదాత్తాలంకారాలు కోకొల్లలు.

"మంగళ మమ్మకున్ సకల మంగళ మంజుల నేత్రికిన్ జయా
మంగళ మిందిరా సతికి మంగళ మీ యలమేలు మంగకున్
మంగళ మందు మందునే మఱియు మంగళమందును దేవలోక ది
వ్యాంగన లెల్ల నీ సతికి నారతు లెత్తురు వేంకటేశ్వరా!"[2]

పై పద్యంలో మంగళ మమ్మకు, జయ మంగళ మిందిరా సతికి అంటూ దేవలోక దివ్యాంగనలు అలమేలు మంగకు హారతి

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం – 16 ప.
2. " " – 28 ప.

ఇవ్వడం సమృద్ధి సూచికం కాబట్టి ఉదాత్తాలంకారం.

"ఓ కమనీయ కంబుముఖి యో వలరాయని తల్లి యో సుధా
సైకత బాహురీ జఘన చక్రిణి యో యలమేలు మంగ నీ
వే కరుణించి కావుమని వేడ్కల నింద్ర పురంధ్రులందఱున్
చైకొని నీ లలామ ప్రతిమ బ్రస్తుతి సేతురు వేంకటేశ్వరా!"[1]

పై పద్యంలో కమనీయ కంబుముఖి యో వలరాయని తల్లి, యో సుధా సైకత, బాహురీ జఘన చక్రిణి అని అలమేలు మంగమ్మను కొనియాడుతూ "నీలాల ప్రతిమ ప్రస్తుతి చేతురు" అని అలమేలు మంగమ్మ వర్ణన సమృద్ధి సూచికం కాబట్టి ఉదాత్తం.

"వెలయగ వేంకటాచలము వీథుల గమ్మని పుష్ప వృష్టికం
పలరగ వేగి వచ్చి యులపొంగ నయ్యలమేలు మంగతో
నలరగ గోరకమ్మల లతాంగన లిమ్మల సేస జల్లగాం
గల కల నవ్వు మిమ్ముం గల కంధ శుకావళి వేంకటేశ్వరా!"[2]

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం – 36 ప.
2. " " – 42 ప.

అనే పద్యంలో వేంకటాచలమందు వీధులు పుష్పించిన చెట్లతో ఆ పుష్పాలు వాసనలు విరజిల్లుతూ తలంబ్రాలుగా క్రిందకు పడుతున్నవని వేంకటాచల వీధుల శోభ హృదయాంగంగా వర్ణింపబడ్డాయి. కాబట్టి ఉదాత్తాలంకారం.

"ఇతఁడల మేలు మంగ విభుఁడీతఁడెవో కలశాబ్ధి కన్యకన్
సతతము జిత్తమిచ్చిన రసజ్ఞుఁడు ప్రాజ్ఞుఁడు సర్వవైభవో
న్నతఁడు రమాసతీ ప్రియుఁడు నందక శార్ఙ్గధరుండటంచు ని
న్నతివలు మెచ్చి మెచ్చి కొనియాడుదు రెప్పుడు వేంకటేశ్వరా!"[1]

అనే పద్యంలో ప్రశంసకలిగిన వేంకటేశ్వరుడు అలిమేలుమంగ విభుడు, రసజ్ఞుడు, ప్రాజ్ఞుడు, సర్వవైభవోన్నతుడు, రమాసతి ప్రియుడు, శార్ఙ్గధరుడని స్త్రీలు మెచ్చి మెచ్చి కొనియాడుటం శ్రీనివాసుని సమృద్ధి హృదయాంగంగా వర్ణన కాబట్టి ఇది ఉదాత్తాలంకారం.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం– 77 ప.

(౮) అత్యుక్తి :- ఉదాత్త అలంకారానికి దగ్గరగా వున్నా లోకాతీతంగా అత్యుక్తి. శౌర్యాన్ని గాని ఔదార్యాన్ని గాని అద్భుతంగా వర్ణించటం అత్యుక్తి –

"దుగ్ధ పయోధి కన్యా జలధుల్ జగముల్ దనకుక్షి నున్న సు
స్నిగ్ధ కృశోదరాంగి తులసిం బ్రియురాలల మేలుమంగయుం
................................ నుదు నిన్ను మునీంద్రు లెన్నకున్
దిగ్ధరణీ ధరంబుల నుతింతురు నవ్వాదు వేంకటేశ్వరా!"[1]

బ్రహ్మాండాన్ని తన ఉదరంలో దాచిన వేంకటేశ్వర స్వామి హృదయంలో నివసించే అలమేలు మంగ సౌందర్యాన్ని మహర్షులు స్తుతించారని అద్భుతంగా వర్ణించిన ఈ పద్యం అత్యుక్త్యలంకారానికి ఉదాహరణ -

(౯) స్వభావోక్తి :- వస్తు వర్ణన ఉన్నది ఉన్నట్లు చేస్తూ అందులో చారుతను సాధించటం స్వభావోక్తి.

"చెదిరిన చిన్ని లేఁ గురులు చెక్కిన జాలంగ ముద్దు మోముతో
వదలిన కొప్పు తోడ నిడువాలిక కన్నులు నిగ్గుదేలంగా
నుదటున నిన్నుఁ గూడి మహామోహనలతితో నలమేలు మంగ నీ
యెదుటను మనోజ్ఞ సంపదల నెగలి నుండెనో వేంకటేశ్వరా!"[2]

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం – 25 ప.
2. " " – 13 ప.

ఈ పద్యంలో వదులు కొప్పుతో చెదిరిన ముత్యాల చెక్కిలు జారిన ముఖంతో వున్న అలమేలు మంగ శ్రీనివాసుని చూస్తున్నట్లు అన్నమయ్య సహజ సిద్ధంగా వర్ణించాడు కాబట్టి ఇది స్వభావోక్తి అనవచ్చు.

"తొలకరి మించు తొయ్యలి వధూమణి చక్కని తల్లి మానినీ
తిలకము దేవదేవుని సతీమణి యో యలమేలు మంగ"[1]

పై పద్యంలో తొలకరి మించు తొయ్యలి వధూమణి చక్కని తల్లి వేంకటేశ్వరుని సతీమణి స్త్రీలలో శిఖామణియని అలమేలు మంగమ్మను కొనియాడుతూ అన్నమయ్య సహజ సిద్ధంగా వర్ణించాడు కాబట్టి స్వభావోక్తి.

"కుంకుమ కస్తూరి ప్రభ గుసుల్కొన చెక్కుల జాలి దివ్వ లా
టంక మణి ప్రభా ప్రతతి విడంబములో నలమేలు మంగ భూ
జాకల నందలింప గనె జల్లన నీ చిత్తము నీకు నంతలో
కొంకన మించు మిమ్మ పులకాంకుర కోటులు వేంకటేశ్వరా!"[2]

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం – 14 ప.
2. " " – 21 ప.

పై పద్యంలో కుంకుమ కస్తూరి ప్రభ జిగుల్కొనడం సహజసిద్ధం కాబట్టి స్వభావోక్తి.

"కొలఁదికి మీఱఁ గ్రొవ్విరులు కొప్పునఁ జాఱఁగ జూపు కన్నులన్
గులుకుచు నుండ నెన్నుదుటఁ గుంకుమతో నలమేలు మంగ వె
న్నెల నునుఁదీఁగయై కళలు నిండిన పుత్తడి బొమ్మయై నినుం
గలిసి కరంబునం జెనయఁ దంటరిగా తమి వేంకటేశ్వరా!"[1]

పై పద్యంలో కొప్పులోని క్రొవ్విరులు జారగ, కుంకుమ చెదరగ ప్రక్కచూపు చూస్తున్న అలమేలుమంగ వెన్నెల నునుదీగ కళలు నిండిన బంగారు బొమ్మ అని అలమేలు మంగమ్మ రూపం సహజ సిద్ధంగా వర్ణించబడింది కాబట్టి యిది స్వభావోక్తి అనవచ్చు.

"ఇలనల మేలు మంగ నినునేమని యర్థిలునో యేకతంబునన్
గలికి మెఱుంగు చాలు తెలికన్నులు జరెన నద్దలింపుచున్
బలుకుల ముద్దు లింపొలయ భారపు గుబ్బల దూర నిల్చుచున్
ఝల ఝల కొప్పు సంపెంగలు జాఱులు రాలఁగ వేంకటేశ్వరా!"[2]

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం — 33 ప.
2. " " — 70 ప.

...కీ పద్యంలో అన్నమయ్య అలమేలు మంగా శ్రీనివాసుల సంభోగ సమయంలో అలమేలుమంగ కొప్పునుండి సంపెంగలు, జాజులు జలజలా రాలినట్లు సహజంగా వర్ణించాడు. కాబట్టి స్వభావోక్తి.

(4) రూపకాలంకారం :- ఉపమాన ధర్మాన్ని ఆరోపించటంగాని ఉపమానోపమేయాలకు అభేదం చూపటం గాని రూపకం.

"కిలకిల నవ్వు నవ్వి చాలకించితి మంచి సుధారసంబు నీ
పలుకుల తేనెలన్ విభుని బట్టము గట్టితి నీదు కౌగిటన్"[1]

అనే పై పద్యంలో పలుకుల తేనెల రూపకం.

"ఒక మురిపి నీవు కన్గొనల నొయ్యనఁ జూచిన నీ విభుండు లోఁ
గన విరిదమ్ము చేరునటు కౌగిటి కో యలమేలు మంగ నీ
వికచ విలాస మంజు నరవిందు మరందపుఁ దేనె పల్కులన్
బికశుక పంక్తి నీకుఁ దల పింపును నీ సతి వేంకటేశ్వరా!"[2]

పై పద్యంలో అరవిందమరందపు తేనె పల్కులలో రూపకాలంకారం వుంది.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం — 3 ప.
2. " " — 7 ప.

రూపకాలంకారానికి కింది పద్యం కూడా ఉదాహరణగా చూడవచ్చు.

"కూరిమి సాన పట్టిన చకోరపుఁ గన్నుఁ గవల్ దప్పకున్నన్
జేరువ మించుమొత్తై మెఱయుఁ జిమ్మెల బొమ్మల బంధు సత్ప్రదా
వారక గాంచి నీ తరుణి వెన్నెల శ్రీ యలమేలు మంగ నీ
సారపు నేర్పుఁ లో గాంచెను జక్కని రాముని వేంకటేశ్వరా!"[1]

౮) <u>అతిశయోక్తి</u> :- భేదమున్నా లేనట్లు, లేకున్నా ఉన్నట్లు, సంబంధమున్నా లేనట్లు, లేకున్నా ఉన్నట్లు చెప్పడం అతిశయోక్తి.

"సరసిజ సంభవాది దివిజ ప్రకరంబుల సంపదల్ సువి
స్తారములు గాఁగఁ గన్గొనలఁ జల్లెదు శ్రీ యలమేలు మంగ నీ
తరుణి యుదరంబునఁ జెలఁగఁ దున్నయమందెడు నీకుఁ బోలియే
పరము పడు ప్రభుత్వము న పార మహత్త్వము వేంకటేశ్వరా!"[2]

బ్రహ్మ మొదలైన వారికి సిరిసంపదలను అలిమేలు మంగమ్మ తన కనుగొనల మూలాన ప్రదానం చేస్తున్నదని వర్ణితం. ఇందులో సిరిసంపదలకు కనుగొనలకు లేనిసంబంధం కల్పించబడటంచేత ఇది <u>అతిశయోక్తి</u> అలంకారం.

1. శ్రీ వేంకటేశ్వర శతకం - 8 ప.

**2.5. మకుటము :-** అన్నమయ్య రచించిన 'వేంకటేశ్వరశతకము' నకు 'వేంకటేశ్వరా!' అనేది మకుటం. ఇది కలియుగ దైవమైన వేంకటేశ్వర స్వామి నామధేయం.

అన్నమయ్య రచించిన ఈ శతకంలో కొన్ని ప్రత్యేకతలున్నవి. శతకం అంతటా అలమేలు మంగకు ప్రాధాన్యం ఉండగా మకుటం మాత్రం 'వేంకటేశ్వరా!' అని ఉండటం విశేషం.

**2.6. ఆత్మీయత :-** భావ జగత్తులో సంచరించే కవి ఆత్మను పరిశీలిస్తే గోచరించే మూర్తినే "ఆత్మీయత" అని చెప్పవచ్చును. కవి ఆత్మీయ భావాలను తెలియజేసేది ఆత్మీయత. భక్తి శృంగార పారవశ్యం నిండిన హృదయంతో అన్నమయ్య ఈ శతకంలో అలమేలు మంగా శ్రీనివాసుల నామ, రూప, లీలాదులను వర్ణించి తాను తరించి ఇతరులను తరింప చేసిన మహానుభావుడు అన్నమయ్య. నాయిక విరహావస్థను తొలగించేందుకు అన్నమయ్య తానే

చెలికత్తె అయ్యాడు.

"మా యలమేలు మంగ చెలువాం యలయించెడు వేళ సేసినన్
తోయజ గంధి నీకు మఱి తోడనె తక్కిన దుప్పటి దిద్దునా
చేయగ నిద్దురం దొలగ జేయుదు గాక విలాస వైఖరిన్
శ్రీ యువతీ జేయు వేసనల కిన్నియు దోసలు వేంకటేశ్వరా!"[1]

ఈ పద్యంలో అలమేలు మంగా శ్రీనివాసుల సన్నిధి కొరకు తపిస్తున్న ఆనాటి చెలికత్తె అయి తన హృదయానుభూతిని ప్రకటించాడనవచ్చు.

సుధామైకత, వలరాయని తల్లి,
చందిర వదనాబ్జ, లతాంగలలిత, మంజులవాణి, మీనచకోరనేత్రి, జగదేక మోహిత, మృగలోచన, పరమేశ్వరి, చతురాలు, జవ్వని పూబోణి కలికి, పద్మిని అని అనేక పదచిత్రాలతో అలమేలు మంగను, రమేశ్వరా, ఘనుడా, కరావిందుడు, జగత్ప్రభూ, రసజ్ఞుడు, ప్రాజ్ఞుడు, రమాసతి ప్రియుడు, నందక శార్ఙ్గధరుడు, రమాకాంత విలాస సరస సుహృత్ అని శ్రీనివాసుని స్వరూపాన్ని అనేక పదచిత్రాలతో కొనియాడుతూ తన హృదయానుభూతిని ప్రకటించుకొన్నాడు అన్నమయ్య.

1. శ్రీ వేంకటేశ్వర శతకం — 18ప.

"పల్లవ పాణి విశ్వగురు భామిని యుట్టి ప్రపంచ మంతకున్
దల్లి సమస్త జీవుల నిదానము శ్రీ యలమేలు మంగ నీ
చల్లని చూపు చల్కి వెద చల్లగ ఋషుల మైత్రి మధ్రు భూ
మెల్లను నీ వధూమణి ననేక విధంబుల వేంకటేశ్వరా!"[1]

పై పద్యంలో అన్నమయ్య అలమేలు మంగ చూపుతో భూమెల్ల చల్లబడుతుందని తన ఆత్మానుభూతిని ప్రకటించాడని చెప్పవచ్చును.

## 2.7 వర్ణనలు:

1. విహార వర్ణన :- అష్టాదశ వర్ణనల్లో విహార వర్ణన ఒకటి. అన్నమయ్య అలమేలు మంగా శ్రీనివాసుల విహారాన్ని వర్ణించిన విధం చూడండి.

"అందవు కోసి యుమ్మె విరులంచును జేరలమేలు మంగని
న్నందగ గోర జెక్కులటు నొక్కిన నాకును నందవంచు న
య్యింద ముఖి ప్రియంబులర చెత్తుచుఁ బుష్పులు కోయఁజేయని
ష్యంద మరంద ఘుర్ఘరస సంగతు లబ్బెను వేంకటేశ్వరా!"[2]

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం — 38 ప.
2. " " — 23 ప.

ఈ పద్యంలో నాయికానాయకులు విహారంలో ఉన్నారు. అక్కడ వాసనలు విరజిల్లే పుష్పాలు కన్పించాయి. అవి తనకు అందక పోవడంచేత పుష్పాలుకోసి యిమ్మని నాయకుని నాయిక వేడింది. అవి నాకు అందవని ఉడికించి నాయికకు చివరకు పూలు కోసి యిస్తాడు నాయకుడు.

(ii) **విరహ వర్ణన :-** అష్టాదశ వర్ణనల్లో విరహవర్ణన ఒకటి. విరహం అంటే ఎడబాటు. నాయికానాయకుల మధ్య ఎడబాటు కొంతకాలం తర్వాత ప్రేమనధికం చేస్తుంది.

"తరుణులు మలవీడెఁ బుష్పోదయుఁ దోడనె బారెడ మెఱుంగు తెప్పలున్
బరవశ భావ మేర్పడియెఁ బాయక నీ వలమేలు మంగనీ
వరునిఁ దలంచి తా యనుచు పాసిన మేనుల దీవకాంచినుల్
సరసున నీ లతాంగి కుప చారము సేతురు వేంకటేశ్వరా!"[1]

పై పద్యంలో అన్నమయ్య అలమేలు మంగ స్వామిని తలచుకొంటూ విరహాన్ని పొంది దశావస్థలకు గురికావడాన్ని వర్ణించాడు.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం – 91 ప.

(iii) రతి వర్ణన :- 'శ్రీ వేంకటేశ్వర శతకం'లో అలమేలు మంగా శ్రీనివాసుల దివ్య శృంగారం వర్ణించబడింది.

"కనకప్రుఁ బీఠి నెక్కి రతికాంత సరాకృతి నీవు వేడులం
జనువేడ నీదు చెంగటఁ బ్రసన్నతతో నలమేలు మంగతోం
చన నవ కింకిణీరవము సన్నపు దాళగతిని రచింపగాఁ
గనుఁగవ మోడ్చి మోడ్చి రతిఁ గౌఁగిటఁ జేర్తువు వేంకటేశ్వరా!"[1]

ఈ పద్యంలో వేంకటేశ్వరుడు అలమేలు మంగను కౌగిట చేర్చుకొనుట చక్కగా వర్ణించారు.

(iv) వేంకటేశ్వర అలమేలు మంగ మాహాత్మ్య వర్ణన:- అన్నమయ్య 'శ్రీ వేంకటేశ్వర శతకం'లో వేంకటేశ్వర అలమేలుమంగా మాహాత్మ్య వర్ణన చూడండి.

"నెలతి నలమేలు మంగకును నీకును పద్మభవాండ భాండమే
మెలసిన బొమ్మరిల్లు తను మేడలు మేదటు లోకముల్ ప్రభల్
తెలివిగ మించు నయ్యినుఁడే దీపము గుజ్జనగూడు చంద్రుడే
కొలిచిన దేవ సంఘములె కొల్వులు బంట్లును వేంకటేశ్వరా!"[2]

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం – 57 ప.
2. " " – 66 ప.

2.8. జాతీయాలు - పలుకుబడులు :- జాతీయాలనే పలుకుబడులనీ నుడికారాలనీ అంటారు. ఇవి భాషకు జీవగట్టులు. జాతీయం అనేది 'Idiom' అనే ఆంగ్ల పదానికి సమానార్థకంగా ఉపయోగిస్తున్నారు. ఇవి భాషా సంప్రదాయాలే కాకుండా జాతి సంప్రదాయాలను కూడా తెలియజేస్తాయి.

సంస్కృత ఛందస్సులను, సంస్కృత కావ్యాలను యథా తథంగా అనువదించే పద్ధతులను విడనాడి అన్నమయ్య ప్రజా బాహుళ్యంలో ప్రచారంలో ఉన్న జాతీయాలను 'శ్రీ వేంకటేశ్వర శతకం'లో ప్రయోగించాడు. చూడండి.

కిల కిల నవ్వు...... (3)

తొలుకరి మించు తొయ్యలి, నెలపుల చూపులు...... [14]

నిర్లలాన్నములు...... [16]

గోవ్వారులు, పుత్తడి బొమ్మ...... [33]

పడమడ చూలి...... [34]

బొమ్మరిల్లు, బొమ్మ పొత్తికలు...... [35]

చల్లని చూపు...... [38]

రెప్పల నవ్వు...... [46]

నీటి మజ్జనం....... [41]

గుజ్జన గూడు....... [66]

నిడు వాలికా చూపు...... [67]

యూన వెట్టు ......... [97]

సంతర్పణం ....... [96]

2.9. పద ప్రయోగ విశేషాలు :-

(i) ధ్వన్యనుకరణం :- ఒకే పదం మరల ఆవృత్తమైన దాన్ని ధ్వన్యనుకరణం అంటారు. అంటే ధ్వనిని అనుకరించడం.

కిల కిల ...... [35]

మిటి మిటి...... [105]

వచ్చి వచ్చి..... [58]

మొజ్జి మొజ్జి...... [57]

బడి బడి....... [67]

జల జల....... [70]

మెచ్చి మెచ్చి....... [77 ప]

ముసి ముసి....... [80 ప.]

ధగధగ........ [85]

సారెసారె....... [92]

ధళధళ...... [95]

అన్నమయ్య 'శ్రీ వేంకటేశ్వర శతకం' లో పై విధమైన ధ్వన్యనుకరణ పదాలున్నాయి.

ఈ విధంగా అన్నమయ్య 'శ్రీ వేంకటేశ్వర శతకం' నందలి రచనా విధానంను శ్రీకారం, ఛందస్సు, రసరామణీయకత, శబ్దాలంకారాలు, అర్థాలంకారాలు, మకుటము, ఆత్మీయత, వర్ణనలు జాతీయాలు - పలుకుబడులు, పదప్రయోగాలు అనే అంశాలు పరిశీలించడమైంది.

## మూడో ప్రకరణం

# శ్రీవేంకటేశ్వర శతకంలో సాంఘిక పరిస్థితులు

# శ్రీవేంకటేశ్వర శతకంలోని సాంఘిక పరిస్థితులు

సాంఘీక చరిత్ర మానవ చరిత్ర. ఇది జనజీవనాన్ని ప్రతి శతాబ్దంలో ఎలా ఉన్నదో తెలుపుతుంది. సాహిత్య రచనలు సామాన్యంగా సమకాలీన సాంఘీక జీవనానికి ప్రతిబింబాలు. ఒక జాతియొక్క సాంఘీక రాజకీయాది చరిత్ర నిర్మాణానికి శాసనాది సాక్ష్యాలతో కాక కవుల కావ్యాలు కూడా చాలా వరకు తోడ్పడుతాయి.

కవి సంఘజీవి కాబట్టి భావనాంబర వీధిలో ఎంతటెంతగా విహరించినప్పటికి సంఘాన్ని దిగమించి పోలేడు. తెలుగు దేశపు సాంఘీక చరిత్రను నిర్మించటానికి నన్నయకాలం నుండి వెలసిన తెలుగు రచనలు కొంతవరకు ఉపకరిస్తున్నాయి. తెలుగు సాహిత్యంలో చంపూకావ్య ప్రబంధ ద్విపద రచనల్లో ప్రతిబింబమైన సాంఘిక జీవిత విశేషాదులు శతకాల్లో ప్రతిబింబిస్తున్నాయి.

శతకాల ప్రజాజీవితానికి

దర్పణాల వంటివి. శ్రీ వేంకటేశ్వర శతకం మొట్టమొదటి శృంగార శతకం దీనికర్త తాళ్ళపాక అన్నమాచార్యులు. ఈ శతకంలో ఆనాటి సాంఘిక పరిస్థితులను గూర్చి కూడా వివరించడం జరిగింది. అలంకరణ, వినోదాలు, ఆహారపదార్థాలు, విలాసాలు, ఆచారవ్యవహారాలు, పూజా విధానం, ఉత్సవాలు అనే అంశాలను ఈ ప్రకరణంలో వివరించడమైంది.

3.1 అలంకరణ :- ప్రాచీన కాలంలో స్త్రీ పురుషులకు అలంకరణ సమానమే అయినా నాగరికతా ప్రభావం వల్ల నేడు భిన్నంగా కన్పిస్తుంది. తాళ్ళపాక అన్నమయ్య శ్రీ-వేంకటేశ్వర శతకంలో వస్త్రాలంకరణను, భూషణాలంకరణ కేశాలంకరణగా విభజించి పరిశీలించడం జరిగింది.

(i) భూషణాలంకరణ :- పూర్వం పురుషులు కూడా ఆభరణాలు ధరించేవారు. కాని ఈ ఆభరణాల మీద పురుషుల కన్నా స్త్రీలకే మక్కువ ఎక్కువ. అన్నమయ్య శ్రీ వేంకటేశ్వర శతకంలో పలు ప్రయోగాలను పరిశీలించి చూస్తే ఈ విషయం మనకు విశదమౌతుంది.

"లలితపుఁ గంకణాంగద కలాధ్వని ఘల్లని మ్రోయు నుంగరం
బులు మణి నీల కాంతుల ప్రభుత్వములతో నలమేలు మంగకు
చ్చల పెను ప్రేమతోఁ దులసి హారములతో నినుఁజేరవచ్చు నం
దెలు మొలనూలు ఘంటలు, జలజాక్షను లీనఁగ వేంకటేశ్వరా!"[1]

పై పద్యాన్ని బట్టి నాడు పురుషులు ఉంగరం, మణులు, అందెలు, మొలనూలు ఘంటలు ధరించేవారని తెలుస్తుంది.

"కుంకుమ కస్తూరీ ప్రభ జిగుల్కొన పెక్కుల జాల దివ్యతా
టంక మణి ప్రభా ప్రతతి విడంబములతో నలమేలు మంగ"[2]

అనే పద్యంలో కుంకుమ, కస్తూరిని, తాటంకాలను స్త్రీలు ధరించేవారని విదితమౌతుంది.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం – 20 ప.
2. " " – 21 ప.

"............ లసు బబ్బిలి కాయలు పైఁడి పట్టియల్
మోదమెలర్ప నందియలు మ్రోయఁగ నచ్చెల మేలుమంగ!"[1]

అనే పద్యంలో అలమేలుమంగ ధరించిన బంగారు పట్టీలు, అందెలను నాడు ఆభరణాలుగా ధరించేవారని చెప్పబడింది.

"పచ్చల సంది దండలును బాహుపురుల్ మణి నూపురంబులున్
మచ్చరికంబులుం బసిఁడి పట్టెల మ్రోతలుఁ జల్లు మ్రోయంగా"[2]

అనే పద్యంవల్ల పచ్చల సంది దండలు, మణినూపురాలు, పసిడి పట్టీలు, ధరించేవారని తెలుస్తుంది.

ఇంకా ఆనాటి స్త్రీలు ముంజేతికి అలంకరణ కోసం ఘనరత్న కంకణాలను, మెడను ముత్యాలహారాలను ధరించేవారని శ్రీ వెంకటేశ్వర శతకంలోని కింది ప్రయోగాల వల్ల తెలుస్తుంది.

"కసిగల చూపు చిమ్ముచును కంకణ హస్తము సాచి కుంచె చే" [80ప]

కడిసిన సేస ముత్తెముల కంఠసరుల్ ఘనరత్న కంకణాంగద" [84ప]

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం - 44 ప.
2. " " - 88 ప.

## (ii) కేశాలంకరణ :-

పూర్వకాలంలో స్త్రీ పురుషు లిద్దరూ జుట్టును పెంచుకునేవారు, సిగచుట్టి పూలు ముడుచుకునేవారు. పాశ్చాత్యసంస్కృతి ప్రభావంతో పురుషులకు జుట్టు పోయి క్రాఫ్ వచ్చింది. స్త్రీలు కొప్పు జడ వేసుకోవడం కన్పిస్తుంది. అన్నమయ్య శ్రీ వేంకటేశ్వర శతకంలో స్త్రీలు పుష్పాలను తమ కురుల్లో ధరించేవారని ఈ క్రింది పద్యాలవల్ల తెలుస్తుంది.

"జల జల కొప్పు సంపెంగలు జాజులు రాలఁగ వేంకటేశ్వరా!
[70 ప]
జాజుల కొప్పు వీడ పర సంబున మీచును వేంకటేశ్వరా!"
[92 ప]

నాటి స్త్రీలు జాజులు, సంపెంగలు కొప్పులలో ముడుచుకునేవారని తెలుస్తుంది. నాటి స్త్రీలు కొప్పులు ధరించేవారని తెలుస్తుంది

"యలవేలు మంగ లీలా చికురంపు గొమ్ముడి" [30 ప]

అనే పద్యంవల్ల ఆ నాటి స్త్రీలు కొమ్ముడి వేసుకునే వారని తెలుస్తుంది.

## 3.2. ఆహార పదార్థాలు :-

మనిషి జీవించటానికి కావలసిన వాటిల్లో ముఖ్యమైనది ఆహారం. చవులూరించే విధంగ తెలుగు కవులు తమ కావ్యాల్లో ఆహారపదార్థాలను గురించి వర్ణించారు. సామాన్య ప్రజలకు సంకటి, అంబలి ఆహారం కాగా ధనవంతులకు, రాజులకు షడ్రసోపేతమైన భోజనం ఆహారంగా కన్పిస్తుంది. ఇది కేవలం ఆకలి తీర్చుకునేందుకే కాకుండా ఆత్మకు తృప్తి కల్గిస్తుంది.

నాటి ఆహారపదార్థాలు చూడండి:-

"నించిన పంచదారలును నేతులుఁ దేనెలుఁ గమ్మఁగాఁ గదా
లించిన కూరలున్ బరిమళించగ నయ్యల మేలు మంగ వ
డ్డించిన నిర్మలాన్నములు డెందమెలర్పఁగ నారగింతు నీ
మించిన దీయు చేతులను మేలము లాడుచు వేంకటేశ్వరా!"
[16ప.]

నాడు పంచదార, నేయి, తేనె, కమ్మగా వండిన కూరలును నిర్మలాన్నం ఆహారపదార్థాలుగా వుండేవని తెలుస్తుంది.

"అతిసెలు నూనె బూరియలు కాగులు చక్కెర మండిగల్ వడల్
బురుడలు పాల మండిగ లపూపము లయ్యల మేలుమంగ నీ
కరుదుగా విందు వెట్టు పరమాన్న చయంబులు సూపకోటియున్
నిరతి వి నిర్మలాన్నములు నేతులు సోనలు వేంకటేశ్వరా!"[1]

పై పద్యంలో అన్నమయ్య అతిసెలు, నూనె బూరెలు, వడలు, చక్కెర మండిగలు, పాలమండిగల పూపాలు, పరమాన్నం, బురుడలు, పాలతాలికలు, నిర్మలాన్నం అనే ఆహారపదార్థాలను గూర్చి వివరించడం జరిగింది. నాడు విందుభోజనాలు జరిగేవని పై పద్యంవల్ల తెలుస్తుంది.

## 3.3. వినోదాలు :-

ఉదయం నిద్రలేచింది మొదలు సాయంత్రం చీకటి పడేదాకా శ్రమించి పనిచేసే ప్రజలకు వినోదాలు మానసిక దివ్యౌషధాలు. వాటివల్ల వాళ్ళు తమ కష్టమంతా మరచిపోయి ఉల్లాసంగా ఉంటారు. అన్నమయ్య శ్రీ వేంకటేశ్వర శతకంలో నాడు ప్రజలు వినోదాన్ని కల్గించే వివిధ అంశాలను ఈ క్రింది విధంగా వివరించవచ్చు.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం – 50ప.

(i) **క్రీడలు** :- క్రీడలు వ్యక్తి శారీర దారుఢ్యాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక ఆరోగ్యాన్ని కూడా కల్గిస్తాయి. వాటి ప్రాధాన్యాన్ని గుర్తించిన కవులు తమ కావ్యాల్లో అక్కడక్కడా ప్రస్తావించారు. అన్నమయ్యగా శ్రీ వేంకటేశ్వర శతకంలో గుజ్జన గూడు, పైడి బొమ్మ, బొమ్మరిల్లు, బొమ్మ పొత్తికలు, బొనపు దొంతుల క్రీడలు నాడు ఆడబడేవని కింది పద్యంలో వివరించాడు.

"................... గుజ్జైన గూళ్లును బైడి పొళ్లు మా
యమ్మకు బొమ్మరిల్లు లలాంగికి మాయలమేలు మంగకున్
బొమ్మలు బొమ్మ పొత్తికలు బొనపు దొంతులటంచు నీ పతిన్
నెమ్మి భజించి మ్రొక్కుదురు నిర్జర కాంతలు వేంకటేశ్వరా!" [1]

" దొరలిన మేని గందపొడి ధూళి వసంతము ఘర్మవారిపైఁ
జిలికిన పుష్పరందెనెల వసంతము నీ కలమేలు మంగతో
నెలసి కరంగు చిత్తముల నీళ్ళ వసంతము మీకు మీకు నీ
యొలపులు నీ ప్రియంబులు మహోన్నతు లెట్టివో వేంకటేశ్వరా!" [2]

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం — 35 ప.
2. " " — 48 ప.

పై పద్యంలో అన్నమయ్య అలమేలుమంగా వేంకటేశ్వరులు పువ్వుల తీసెల వసంతం చల్లుకొనుటను వివరించాడు. అనగా నాటి ప్రజలకు వసంతాలాడుకోవడం వినోదం అని భావించవచ్చు.

"ఒలపగు మీ విహారత మే లుప్పున బట్టెలు బిల్ల టిప్పుల
చెలువుగ బిల్లకోటులు ప్రసిద్ధిగ నయ్యల మేలు మంగకున్"[1]

పై పద్యంలో అన్నమయ్య బిల్ల టిప్పులు, బిల్ల కోటులు అనే ఆటలను గూర్చి వివరించాడు.

(ii) **విలాసాలు** :- సమాజంలో ప్రతి వ్యక్తి తనకి వున్నంతలో విలాసవంతమైన జీవితం గడపాలని కోరుకుంటాడు. ప్రజల విలాస జీవితం వారివారి ఆర్థిక స్థితిగతులననుసరించి ఉంటుంది. తాళ్ళపాక అన్నమయ్య శ్రీ వేంకటేశ్వర శతకం ఆధారంగా నాటి ప్రజల విలాస విషయాలను ఈ క్రింది విధంగా వివరించడమైంది.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం - 58 ప.

(iii) సుగంధ ద్రవ్యాలు :- తాళ్ళపాక అన్నమయ్య కాలంలో భాగ్యవంతులు సుగంధ ద్రవ్యాలను వాడేవారని తెలుస్తుంది. పునుగు కస్తూరి, పచ్చ కర్పూరం, పునుగు గంధం, దివ్యగంధం మొదలైన సుగంధ ద్రవ్యాలు ప్రజలు ఉపయోగించేవారని, స్నానానికి పన్నీటి, పచ్చ కర్పూరపు గంధం నాటి ప్రజలు ఉపయోగించే వారని అన్నమయ్య శ్రీ వేంకటేశ్వర శతకంలోని ఈ క్రింది ప్రయోగాలవల్ల తెలుస్తుంది.

"కస్తూరి పచ్చ కప్పురము గమ్మని పన్నీట ధూళ్ళు, పూత శ్రీ
హస్తము నందు దట్టిపునుగు గందుచు శ్రీ యలమేలు మంగ"
[22ప.]

"గస్తూరి నీటి మజ్జనం చెలిమి వహించి గంధతతులన్నియు
గమ్మటి మజ్జనం"
[41ప.]

"రమేశ్వరా నీ తను దివ్య గంధమే చక్కని యింటి మేనిదని"
[43ప.]

"దొరతీన మేని గందపొడి ధూళి వసంతము ఘుమ్మవారిపై"
[48ప.]

"పచ్చ కప్పురపు బుట్టలు తావులె దివ్యగంధములే"
[62ప.]

"శ్రీ యలరారు కొప్పునం బ్రసిద్ధగ రాజెడు కప్పు ప్రసప్పైడిన్" [15 ప.]

"పునుగు గస్తూరిన్" [87 ప.]

"కర్పూర గంధ సౌఖ్యానములు గప్పున శ్రీయలమేలు మంగకున్" [96 ప.]

ఈ ప్రయోగాలననుసరించి నాటి ప్రజలు భోగభాగ్యాలతో తులతూగేవారని తెలుస్తుంది.

"ఒప్పుగు తూగుటుయ్యాలల నూగుచు నీ వలమేలు మంగ" [40 ప.]

"పలుచని నవ్వులతే విరుల పాన్పులు నీకును వేంకటేశ్వరా!" [62 ప.]

అనే ప్రయోగాల వల్ల నాటి ప్రజలు ఉయ్యాలటుయ్యాలను, పూలపాన్పులను ఉపయోగించి విలాసవంతమైన జీవితం గడిపినట్లు తెలుస్తుంది.

**3.4. పూలు :-** అన్నమయ్య శ్రీ వేంకటేశ్వర శతకంలో పూలని వర్ణిస్తూ వెంకటాచల వీధులన్నీ రకరకాల పూలమొక్కలతో నిండి వున్నవని వర్ణించాడు చూడండి —

"ఎలయఁగ వేంకటాచలము వీధులఁ గమ్మని పుష్పవృష్టితో
సలరఁగ వేగి వచ్చి యలవారఁగ నయ్యలమేలు మంగతో
వెలరఁగ గొరకమ్ముల లతాంగన తమ్ముల సేసఁ జల్లఁగాఁ
గల కల నవ్వు మిమ్మిఁ గల కంఠ సుకావళి వేంకటేశ్వరా!"[1]

"వెల వసంత వేళ వన వీధుల సంపంగి పుష్పటెంట్లలో" అని [41ప.]

"పరిమళమెు కదంబము ప్రభల విడనిరాచిన నిగ్గో" అని [31ప.]

"యచ్చరి కమ్మ పొదము సిందిర సింధుర యాద తమ్మి పూ" అని [5ప.]

"పాయని జాజి పువ్వులనె పట్టుక బాయు...." అని [26ప.]

"సుడిసిన తమ్మిరేకులు ఁబసూన శరీరంబులఁ
గల్హారరేకులన్" అని [67ప]

"జలజల కొప్పు సంపెఁగలు జాజులు రాలఁగ వేంకటేశ్వరా!" అని [70ప]

అన్నమయ్య వేంకటేశ్వర శతకంలో జాజి, సంపెంగ, సింధూర, కల్హార, తమ్మి పూలను, కదంబాన్ని వివరించాడు. ఆ కాలంలో ఈ పూలు లభించేవని తెలుస్తుంది.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం - 42 ప.

3.5. <u>పక్షులు</u> :- అన్నమయ్య శ్రీ వేంకటేశ్వర శతకంలో పక్షుల ప్రస్తావన కూడా కన్పిస్తుంది.

"చిక శుక పంక్తి నీకు దలపించును నీసతి వేంకటేశ్వరా!" [7ప]

"యేఁ చదురాల ! యేఁ చిలుక యేలా ........" [27ప]

"కూరిమి సానపట్టిన చకోరపుఁ గన్ను (గోవన" [8ప]

" ఘన చక్రవాకముల్ " [32ప]

అనే పై ప్రయోగాల వల్ల నాడు పికాలు, చకోరాలు, చిలుకలు, చక్రవాకాలు వుండేవని తెలుస్తుంది.

3.6. <u>ఆచార వ్యవహారాలు</u> :- ఒక సంఘంలో ప్రజలు తరతరాలుగా పాటించే పద్ధతుల్ని ఆచారాలని స్థూలంగా నిర్వచించవచ్చు. ఆచారాలు ప్రజల్లో ప్రాబల్యాన్ని సంపాదించుకొని ఉంటాయి. ఆచారాల్ని ఉల్లంఘించడానికి ప్రజలు సాహసించకుండ వుండడమే దీనికి కారణం. ఇటువంటివే నమ్మకాలు. జానపదుల్లో ఆచారాలకు అత్యంత ఆదరణ వుంది.

(i) <u>వివాహం</u> :- మానవ సంస్కారాలలో పెళ్ళి ప్రముఖమైనది. స్త్రీ పురుషుల మధ్య సన్నిహిత సంబంధం నెలకొల్పడమే వివాహ లక్ష్యం. స్త్రీ పురుషుల సంబంధం ప్రకృతి సిద్ధమైంది. పెళ్ళికి మానవ జీవితంలో అత్యంత ప్రాధాన్యం వుంది. అందుకే మన పెద్దలు పెళ్ళంటే నూరేళ్ళ పంట అన్నారు.

"బాదివి వివాహవేళ దిగంబోసిన ముత్తెపు బ్రాలసందమై
నుదమగు నీకుఁ గన్నుఁగవ ముందటి చెప్పుడు వేంకటేశ్వరా!"
[84ప]

ఆనాడే పద్యంలో నాడు వివాహ సమయంలో వధూవరులు ఒకరిపై ఒకరు ముత్తెపు తలంబ్రాలు పోసుకొనేవారని వర్ణితం. నాడు వివాహం అత్యంత వైభవంగ జరిగేదని కలవారు ముత్తెపు తలంబ్రాలు ఉపయోగించేవారని తెలుస్తుంది.

"లలనాంగన లేమ్మల సేసఁ జల్లఁగా" [42ప] అని అనడంలో నాడు వివాహాల్లో సేస పెట్టేవారని తెలుస్తుంది. వివాహ సమయాల్లో సేస పెట్టడం నేడు కూడా చూస్తున్నాం గదా.

(ii) భార్యాభర్తలు :- కుటుంబంలో సంసారమనే
వాహనానికి భార్యాభర్తలిద్దరూ రెండు చక్రాల్లాంటివారు.
వీరిద్దరి కృషి సమానంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం
సుఖశాంతులతో వర్ధిల్లుతుంది. హిందూ సంప్రదాయం
ప్రకారం ఏ శుభకార్యం నిర్వహించాలన్నా భార్య లేని భర్తకాని,
భర్త లేని భార్యకాని అనర్హులు. గృహస్థాశ్రమ జీవితంలో
భార్యాభర్తల సంబంధం విడదీయరానిది. సాంసారిక
జీవితంలో భర్తపట్ల గుణవంతురాలైన స్త్రీ ఏవిధంగా
ఉండాలో అన్నమయ్య శ్రీ వేంకటేశ్వర శతకంలో
వివరించారు.

"నించిన పంచదారలను నేతులు దేనెలు గమ్మగాం గదా
లించిన కూరలున్ బరిమళించగ నయ్యల మేలు మంగ వ
డ్డించిన నిర్మలాన్నములు డెంద మొలర్పగ నారగింతు నీ
మించిన దేయు చేతులను మేలము లాడుచు వేంకటేశ్వరా!"[1]

పై పద్యంలో భార్య భర్తకు ప్రేమతో నిర్మలాన్నం వడ్డించగా
భర్త డెంద మొలర్పగ ఆరగిస్తాడని వర్ణితం. ఇది భార్యా భర్తల

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం - 16 ప.

దాంపత్యానురాగానికి ప్రతీక అని చెప్పవచ్చును.

భార్యాభర్తలు అన్యోన్యంగ ఉన్నప్పటికి ఒకప్పుడప్పుడు ఒకరిపై ఒకరు అలిగే వారని అన్నమయ్య శ్రీ వేంకటేశ్వర శతకంలో వివరించారు.

"పెనగఁకు మమ్ము చిమ్ము జళిపించిన చూపుల గర్వరేఖ రా
జెనకకు మమ్ము లేఁ జెమట చెక్కులు నోయలమేలు మంగ నీ
ఘనుఁడు కళావినోది రతికాంత విలాస సహస్ర మూర్తి వ
ద్దని పొలయల్కి దిద్దరుల దొంగలు నీసతి వేంకటేశ్వరా!"[1]

పై పద్యంలో భార్య భర్తపై అకారణంగ అలిగిందని చెలికత్తెలకు తెలుసు కనుక వారు మధ్యవర్తిత్వానికి సమ్మతించి భార్యను అనునయించి పెనుగులాడుకోవడం వల్ల సంసారం వీధిన పడక తప్పదని, గర్వరేఖ అనర్థాలకు దారి తీస్తుందని, నీ భర్త కళా వినోది అనడంలో స్వామివారి లీలావినోదాలు ఒకసారి గుర్తుకు తెచ్చుకోమ్మని అలమేలు మంగకు వరుసైన చెలికత్తెలు బోధించటాన్ని బట్టి భార్యాభర్తల అన్యోన్యతకు

1. శ్రీ వేంకటేశ్వర శతకం- 52 ప.

సేవకులు కూడా సహాయపడతారని విదితమౌతుంది.

"తలఁచిన గుండె జల్లనును మందెరు నేమి సేతునో
చెలువుఁడు రాఁడటంచు నల సీనవి పోయలమేలు మంగనీ
తొలకరి మించు నెమ్మనము తొయ్యలిఁ జూడక యెట్లు లోర్తునో
యలుగకు మన్న మానవిడు నైనను నెన్నడు వేంకటేశ్వరా!"[1]

పై పద్యంలో భర్త భార్యపై అలిగి వెళ్లటాన్ని, తిరిగి రాకపోతాడని ఎదురుచూడటాన్ని, రాకపోయేసరికి భార్య గుండె జల్లుమని ఆందోళనతో కన్నీళ్లు రావటాన్ని అన్నమయ్య వివరించాడు.

"ఒప్పుగ తూఁగు టుయ్యెలల నూఁగుచు నీవలమేలు మంగతో"
[46ప]

అనే పద్యపాదంలో అన్నమయ్య భార్యాభర్తలిద్దరు తూగుటుయ్యాల లూగటాన్ని వివరించటాన్ని బట్టి వారి అన్యోన్య అనురాగం అర్థమౌతుంది.

"ఆతఁడె నీవు నీవనగ నాతఁడు నీ పలుకే తలంపఁగా
నాతని పల్కె నీహృదయ మాతఁడె పో యలమేలు మంగ"
[17ప]

అనే పద్యం భార్యాభర్తల అన్యోన్యతకు ప్రతీక వంటిదని చెప్పవచ్చును.

1. శ్రీ వేంకటేశ్వర శతకం — 64 ప.

(iii) పూజావిధానం :- సంసార సాగరంలో మునిగి కొట్టుమిట్టాడుతున్న మానవునికి మనశ్శాంతి, భక్తి, వైరాగ్యం, ధార్మిక చింతనం మొదలైనవి కలగాలంటే భగవదారాధన అవసరం. భగవదారాధన నేడు విగ్రహారాధనే! విగ్రహానికి ఒక మందిరం కూడా అవసరం. మనం పూజించేది రాయిని కాదు అందులి దైవాన్ని. ఇందులో భావన ప్రధానం. సామాన్య మానవునికి సర్వవ్యాప్తి, నిర్వికారుడు, సచ్చిదానంద మూర్తి అయిన భగవంతుణ్ణి నిరామయ మార్గంలో పూజించడం కష్టం. కాబట్టి మహర్షులు భగవంతుడికి సాలగ్రామాది ప్రతిమా రూపాల్ని కల్పించి విగ్రహారాధన అంగీకరించారు. ఏకాంతసేవ, జాగారం, ఉపవాసాదుల్ని పాటించడం, మంగళహారతివ్వడం, తనకు తోచిన విధంగా దైవాన్ని పూజించడం ఇవన్నీ పూజావిధానంలోని భాగాలే.

"వడి నలమేలుమంగ నిడువాలికా చూపు నివాళి నీ పయిన్
సుడిసిన తమ్మిరేకుల బ్రసూన శరంబుల గల్వరేకులన్
బడి బడి మీద మీద రస భావనగా దిగ బోసినట్లు హా
పొడవగు పుష్ప జాంపముల పూజలు నీకును వేంకటేశ్వరా![1]

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం – 67 ప.

మనం భగవంతుడికి పూలతో పూజిస్తాం. అలమేలు మంగ కూడా వేంకటేశ్వరునికి తమ్మి, కల్వ పూలరేకుల, సమూహంతో పూజచేసింది.

(iv) జాగారం :-

"జాగరమేల చేసెదవు చంద్ర నిభానన"
[37 ప.]

భక్తులు శివరాత్రి, ముక్కోటి ఏకాదశి మొదలైన పర్వదినాల్లో పగలంతా ఉపవాసముండి రాత్రి పూట భజనలతో భగవంతుని తెల్లవారే వరకు ధ్యానిస్తూ ఉంటారు. అన్నమయ్య పై పద్యంలో జాగరం అనే పదాన్ని ప్రస్తావించటాన్ని బట్టి ఆ కాలంలో కూడా జాగరణ చేసే వారని తెలుస్తుంది. కాని ఇక్కడ దేవి స్వామి కోసం ఎదురుచూస్తూ జాగరం చేసిందని భావించవచ్చు.

(౭) **ప్రసాద నివేదన** :- భగవంతునికి పూజ ముగిసేసరికి ప్రసాదం సమర్పించడం కూడా పూజా విధానంలో భాగమే దానిని అన్నమయ్య క్రింది పద్యంలో వివరించారు.

"అతిసెలు మూనె బూరియలు కాగులు చక్కెర మండిగల్ వడల్
బురుడలు పాలమండిగల పూపము లయ్యల మేలు మంగ నీ
కరుదుగా విందువెట్టు పరమాన్న చయంబులు సూపకోటియున్
నిరతి వినిర్మలాన్నములు నేతులు సోనలు వేంకటేశ్వరా!"

అతిసెలు, మూనె బూరెలు, వడలు, చక్కెర తాలికలు, బురుడులు, పాలతాలికలు, నేతులతో కారుతున్న పరమాన్న సముదాయాన్ని వివరించటాన్ని బట్టి కొండమీద తిరుమల వేంకటేశ్వర స్వామికి ఈ ప్రసాదాలన్నింటిని నివేదనం చేస్తారని తెలుస్తుంది.

(vi) మంగళ హారతి :- పూజకు చివరగా భగవంతునికి మంగళగీతాలు పాడుతూ హారతిస్తారు.

"మంగళ మమ్మకున సకల మంగళ మాంజుల నేత్రికిన్ జయా
మంగళ మిందిరాసతికి మంగళమేయని మేలు నాగకున్
మంగళ మూడు పండునె మరేయు మంగళ మందును దేవలోకది
వ్యాంగన లెల్ల నీసతికి నారతులిత్తురు వేంకటేశ్వరా!"[1]

అనే పద్యంలో అన్నమయ్య అలమేలు మంగకు దేవలోక అప్సరసలు హారతినివ్వడాన్ని వివరించడాన్ని బట్టి ఆనాడు ప్రజలు భగవంతుడికి మంగళహారతిని సమర్పించేవారని తెలుస్తుంది.

3.7. ఉత్సవాలు :- వాగ్గేయకారుడు భక్తితో ఇంత క్షేత్రాన్ని లేదా కమనీయమైన ఉత్సవాన్ని దర్శించినపుడు పారవశ్యంతో పాడిన పాటలలో భక్తి విశేషమే కాకుండా ఆనాటి మత సాంఘికాది విషయాలు కూడా స్పష్టమౌతాయి. వాటిలో ప్రధానంగా ఉత్సవాలు పేర్కొనవచ్చు.

---

1. శ్రీ వేంకటేశ్వర శతకం— 28 ప.

(i) గరుడోత్సవం :- తిరుమల్లో జరిగే బ్రహ్మోత్సవాలలో గరుడోత్సవం ప్రసిద్ధమైంది

"ఇంకొకనాటి కళ్యాణగాఢి సకలోన్నతుడైన ఖగేంద్రమూర్తి పై
సేకట ఎనాద లీల జరియించుచు నయ్యల మేలు మంగ పెం
మకుటవ జేల్చుచున........ "
[24 ప]

అనే పై పద్యంలో సూచన ప్రాయంగ గరుడోత్సవ ప్రసక్తి కన్పిస్తుంది.

(ii) డోలోత్సవం :- డోల అంటే ఊయల. డోలలో స్వామిని దేవేరులను ఉంచి ఊపుతూ జరిపే ఉత్సవం. దీనికే తమిళంలో ఊంజల్ సేవ అని, తెలుగులో ఉయ్యాల సేవ అంటారు.

"ఒప్పుగ తూగు టుయ్యెలల నూగుచు నీ వలమేలు మంగతో"
[46 ప.]

అనే పద్యంలో అలమేలు మంగా శ్రీనివాసులు ఉయ్యల ఊగటాన్ని వర్ణించటాన్ని బట్టి తిరుమల్లో జరిగే డోలోత్సవాన్ని కూడా సూచన ప్రాయంగా తెలిపినట్లు విశదమౌతుందనవచ్చు.

(iii) **కనక వాహనోత్సవం :-** బంగారంతో తయారుచేయబడిన వాహనాన్ని ఎక్కిన స్వామి ఊరేగింపును కనక వాహనోత్సవం అంటారు.

"కనకపు చేరి నెక్కి రతికాంత శరాకృతి నీవు వీధులం
జనునెడ నీదు వెంగటఁ బ్రసన్నతతో నలమేలు మంగ" [57ప]

అనే పద్యంలో అన్నమయ్య నాటి కనకవాహనోత్సవాన్ని సూచన ప్రాయంగా ప్రస్తావించాడనవచ్చు.

(iv) **కళ్యాణోత్సవం :-** వ్యక్తుల కళ్యాణం ఎలాగ వ్యక్తులకి, కుటుంబాలకి మంగళకరమైతే స్వామివారి కళ్యాణం లోకమంతా మంగళకరమయింది. అందువల్లనే దేవాలయాల్లో ఇతర ఉత్సవాలతోపాటు కళ్యాణోత్సవాలకు ప్రాముఖ్యం హెచ్చింది. విశేషించి వైష్ణవాలయాల్లో కళ్యాణోత్సవం చేయించడం శుభప్రదంగా ప్రజలు భావిస్తారు. శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో జరిగే ఉత్సవాల్లో కళ్యాణోత్సవానికి ఉన్న ప్రాముఖ్యం ఇతర ఉత్సవాలకు

లేదనడం అతిశయోక్తి కాదు.

> “...............శ్రీ యలమేలు మంగకున్
> బాదిని వివాహవేళ దిగఁబోసిన ముత్తెపుఁ బ్రాలసందమై
> ముదమగు నీకుఁ గన్నుఁగవ ముందటి చెప్పుడు వేంకటేశ్వరా!”
> [84 ప.]

అనే పద్యంలో అలమేలు మంగా శ్రీనివాసుల వివాహ సమయంలో ముత్యాల తలంబ్రాలను పోసుకోవడాన్ని వర్ణించడాన్ని బట్టి తిరుమల్లో స్వామి కళ్యాణోత్సవంలో ముత్యాల తలంబ్రాలను ఉపయోగించేవారని తెలుస్తుంది. అన్నమయ్య తిరుమల్లో జరిగే కళ్యాణోత్సవాన్ని సూచన ప్రాయంగ వర్ణించాడనవచ్చు.

తాళ్ళపాక అన్నమయ్య

శ్రీ వేంకటేశ్వర శతకంలో సాంఘిక పరిస్థితులు ప్రతిబింబిస్తున్నాయని పై పరిశీలన బట్టి చెప్పవచ్చును.

నాల్గో ప్రకరణం

# ఆంధ్రసాహిత్యంలో అన్నమయ్యస్థానం

# ఆంధ్రసాహిత్యంలో అన్నమయ్యస్థానం

"ఏ వేల్పు సర్వేశు డే వేల్పు పరమేశు
డే వేల్పు భువనైక హిత మనో భావకుడు
యే వేల్పు కడు సూక్ష్మమే వేల్పు కడు ఘనము
ఆ వేల్పు తిరు వేంకటాద్రి విభుడు" (1-75) అని

తన్మయత్వంతో శ్రీవేంకటేశ్వరుని కొనియాడిన పరమ భక్త శిఖామణి తాళ్ళపాక అన్నమయ్య. సంకీర్తనా సాహిత్యాన్ని సృష్టించి సంకీర్తనాచార్యునిగా పదకవితా పితామహునిగా ప్రసిద్ధి పొందారు. శ్రీ వేంకటేశ్వర స్వామిని మొట్టమొదటిగా కొనియాడిన తెలుగు కవీశ్వరుడైన అన్నమయ్య అనేక సంకీర్తనలు గానించినా తనపేరును ప్రస్తావించలేదు. అన్నమయ్య తరువాత వెలసిన సంకీర్తన కర్తలెందరో తమ పేర్లను ప్రస్తావించారు. అన్నమయ్య చెప్పిన సంకీర్తనలు మంత్రాలంటివి ప్రతీతి. మంత్రాలలో వ్యక్తి పేరును పేర్కొనరాదు. కావున అన్నమయ్య ఆ విధంగా

రచించాడని వినికిడి.

"పలికింతువు అక్షరముల పరగనవే వాయింతువు
వెలయగ నీవే వెలగాం వేరొకటి వేఁడేయఋషిమి"
(2-269)

అని పల్కి అసంఖ్యాకంగా సంకీర్తనలను రచించి ప్రసిద్ధి పొందిన విషయాలు తెలిపి ఆంధ్రసాహిత్యంలో అన్నమాచార్యుని స్థానం వివరించడం ప్రస్తుత ప్రకరణ ప్రధానాంశం.

"మాటవి :-

హరినెఱుగని జన్మమది యేలా ఆ-
సరుగ నాతడు లేని చదువేలా
దయ తొలగిన అట్టి తపమేలా
భయము లేని యట్టి భక్తేలా
ప్రియము మానిన యట్టి భక్తేలా
క్రియా విరుద్ధపు కీర్తన లేలా......" (2-44) అని

రచన సాగించిన అన్నమయ్య హరిని తెలియని జన్మ

వ్యర్థమంటాడు. జీవులు మంచి పనులకు బద్ధులై భగవంతుని కీర్తించాలని అన్నమయ్య ప్రబోధం. అన్నమయ్య కీర్తికాంక్ష ఇహలోక సౌఖ్యాన్ని తృణీకరించడమే తన జీవితాన్నంతటిని తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి అంకితం గావించాడు.

"చాలదా బ్రహ్మమిది సంకీర్తనం మీకు
జాలెల్ల నడగించు సంకీర్తనం
సంతోషకరమైన సంకీర్తనం
సంతాపమణగించు సంకీర్తనం"[1] అంటూ

హరినామ సంకీర్తన చేయండని సంకీర్తనా రచన కొనసాగించి పదకవితా పితామహుడని ప్రసిద్ధి పొందాడు.

## 4.1 పదకవితా పితామహుడిగ :-

అన్నమయ్య తెలుగు సాహిత్యంలో అపూర్వమైన పదకవితా ప్రక్రియను ప్రారంభించటంతో పదకవితా పితామహుడని కొనియాడ బడ్డాడు. అయితే

---

1. అన్నమాచార్యుల సంకీర్తనలు — కూర్పు. శ్రీ కామిసెట్టి శ్రీనివాసుల శెట్టి
తిరుమల తిరుపతి దేవస్థాన ప్రచురణ
పు. 36

అన్నమయ్యకు పూర్వం పదకవితా ప్రక్రియ లేదా అనే ప్రశ్న కలగటం సహజం. పదకవిత ఉంది. ఉంటే అన్నమయ్యను పదకవితా పితామహుడని కొనియాడటం సమంజసమా అనే సందేహం కలుగుతుంది. దాన్నిట్లా పరిశీలించవచ్చును. నన్నయ నాడు తెలుగు కవిత్వం ఆరంభమైనా, శ్రీ కృష్ణదేవరాయల యుగంలో వెలసిన పెద్దనకు ఆంధ్ర కవితా పితామహుడని బిరుదు వుంది. తెలుగు కవిత్వం ప్రారంభించిన నన్నయకు లేని బిరుదం పెద్దనకు కలిగింది. పెద్దన తనకు పూర్వసాహిత్యంలో లేని ప్రబంధసాహిత్యానికి పునాదులు వేయక పోయినా సలక్షణమైన ప్రబంధ రాజమైన మను చరిత్రను రచించాడు. ఈ విధంగానే అన్నమయ్యను పూర్వం పదకవిత ఉన్నప్పటికీ పదకవితా పితామహుడని బిరుదం కలిగిందనవచ్చు.

ఏ సాహిత్యంలోనైనా పద సాహిత్యంలో పదమే ముందు ఆవిర్భవించిందనే విషయం సర్వజనాంగీకృతమైన విషయమని తెలుస్తుంది. నన్నయతో

తెలుగు సాహిత్యం ఆరంభమైనా నన్నయ కంటే పూర్వం
పదకవిత ఉందనే విషయం మరువరానిది. తెలుగు
సాహిత్యం నన్నయనాడు ఒక్కసారిగా వెలువడిందని
చెప్పడం అతిశయోక్తి. నన్నయకు పూర్వం తెలుగు
ప్రజల భావాలు పదాల రూపంలో ప్రచారంలో ఉన్నాయనడం
సహజోక్తి. దీనినే పదసాహిత్యమని దేశీయ సాహిత్యమని
వ్యవహరించారు. నన్నయ కంటే పూర్వం మధ్యాక్కర,
తరువోజ, సీసం మొదలైన దేశీసాహిత్య ఛందోరీతులు
శాసనాల్లో కన్పిస్తున్నాయి. పాల్కురికి సోమన తుమ్మెద
పదాలు, వెన్నెల పదాలు, నివాళి పదాలు, గొబ్బిపదాలు,
ప్రభాత పదాలు మొదలైన పదాలను శ్రీశైల పర్వతారోహణ
చేసే భక్తులు పాడినట్లు తెలిపినాడు.

సోమనాథుని తరువాత
చక్రపాణి రంగనాథుని సమస్త్రీవాయు రగడలు పేర్కొనవచ్చు.
ఆ తరువాత నన్నెచోడుడు కుమారసంభవంలో పేర్కొన్న
అంక మాలికలు, గౌడ గీతాలు, రోకటి పాటలు, విదిలింపగ

పాడే పాటలు   పదసాహిత్యానికి నిదర్శనాలు.

12వ శతాబ్దంలో సింహగిరి వచనాలను వ్రాసిన కృష్ణమాచార్యులు తన రచనలను వచన కీర్తనలని పేర్కొన్నారు. కృష్ణమాచార్యుల తోడనే వచన కవితా పద్ధతి ప్రారంభమయింది. "అహోబిలం, సింహాచలం మొదలైన దేవాలయాలలో 13, 14 శతాబ్దాలలో కృష్ణమాచార్యుని నామ సంకీర్తనలు సంకీర్తనం చేయబడుతుండేవని వేటూరి వారు శాసనాధారాలను చూపించారు."[1] అని గంగప్ప గారు పేర్కొన్నారు. కృష్ణమాచార్యుని తరువాత యాగంటివారి పదాలు ప్రచారంలో వున్నట్లు తెలుస్తుంది. తరవాత నాచన సోమనాథుని వసంత విలాసం ప్రబంధంలోనిదిగా లక్షణకారులు పేర్కొన్న "జాజా... మెత్తురు జాజర పాట" అనే పాట పదకవితా శాఖకు సంబంధించినదే. ఇతని తరువాత పోతన గోవిందు మీద బాలల్ని అనుసయించి పాడే పాటల్ని పేర్కొంటే శ్రీనాథుడు

---

1. తెలుగులో పదకవిత- డా॥ ఎస్. గంగప్ప, పుట- 30.

పల్నాటి వీరుల గాథను పాడేందుకనుకూలంగా "పల్నాటి వీర చరిత్ర" అనే ద్విపద కావ్యం రాశారు.

తాళ్ళపాక అన్నమయ్య అవతరణం

తెలుగు పద కవితకు వసంతకాలమైనది. ఇయన రాకతో పద సాహిత్యంలో నూతన కాంతులు వెల్లివిరిశాయి. పద సాహిత్యం కొత్త రూపును సంతరించుకొన్నది. సరికొత్త ఊపందుకొన్నది. సాహిత్యాన్ని సంగీతానికి అతి దగ్గరగా తీసుకు వచ్చే వాగ్గేయకార సంప్రదాయానికి అన్నమయ్య శ్రీకారం చుట్టాడు. సంకీర్తనాచార్యుడైన అన్నమయ్య సంగీతం, భక్తి, సాహిత్యం ఈ మూటినీ మేళవించి పదం అనంత రూపాన్ని తన రచనల్లో విశదీకరించాడు. వైష్ణవ భక్తి సూత్రాలను తన రచనల ద్వారా వెలయించిన అన్నమయ్య చేతిలో పద కవిత విరాట్రూపాన్ని ధరించింది.

తెలుగులో పదకవితాలయానికి

మూల విరాట్టు అన్నమయ్య. నిజానికి అన్నమయ్య ఒక యుగంలో పదకవితకు ప్రముఖుడు, ప్రసిద్ధుడు. ఈ యుగం అంటే 1400 నుండి 1600 వరకు అన్నమయ్య యుగంగా చెప్పవచ్చు.

అన్నమయ్య నాటి జానపదుల వాడుకలో వున్న అనేక జానపద గేయ రీతుల్ని తన పదాల్లో వాడుకొన్నాడు. జాజరలు, లాలి, సువ్వి, గొబ్బి, ఉయ్యాల, చందన, శోభన, మంగళ పదాలు, భాంగు భళాలు, తందనాలు, వెన్నెల పదాలు, చందమామ పదాలు, తుమ్మెద పదాలు మొదలైన వాటినన్నింటిని అన్నమయ్య వాడుకున్నాడు. "అన్నమాచార్యుడు అద్వితీయ ప్రతిభాశాలి, ఋషికల్పుడు. పదం యొక్క అనంత రూపాలను తన రచనల్లో ప్రదర్శించాడు. తన తర్వాతి పదకర్తలకు, కీర్తన కర్తలకు ఆయన మార్గదర్శి అయ్యాడు."[1]

---

1. అన్నమయ్య. పురందరదాసుల సమాగమం – డా॥ ఎస్. గంగప్ప
భారతి – జూన్, 1982 పు 120

సంస్కృతంలోనూ ఆంధ్రంలోనూ కావ్యాలు ధారాళంగా వ్రాయగల శక్తికూడా శ్రీ వేంకటేశ్వర వరప్రసాది అయిన అన్నమయ్యకు కలిగినట్లు ఆయన కర్తృత్వంలో వెలువడ్డ శతకాలు మొదలైన గ్రంథాలను బట్టి స్పష్టమవుతుంది.

అమేయమూ అపూర్వమూ అయిన శిల్పదృష్టి, రసాభావ స్పందన కలిగిన మన అన్నమయ్యకు తల్లి ఉగ్గుపెట్టిన నాడు బాలకునిగా తన నలరించిన దేశి పాటల్లోనూ తాళ్ళపాక, ఉంగటూరు మండెం పల్లె గ్రామాల్లోని జాతరల్లో పల్లెటూరి జనం ప్రదర్శించే బయలాటల్లోనూ, యక్షగానాల్లోనూ తానువిన్న దేశి గేయ రీతుల్లోనూ ఒకానొక మహాద్భుతం కన్పించింది. ఆ తీపి అక్షర బద్ధం చేయడానికి తాను వరప్రసాదిగా జన్మించినట్లు చిన్నతనంలో ఒక తెలియని ఆదేశం పూని వుంటాడు. అలా తనచుట్టూ వినబడే దేశి రీతుల్లో పాటల్ని పాడుకోవడం మొదలు పెట్టాడు. అన్నావదినల్ని,

తల్లి దండ్రులు చెప్పిన పనులు ప్రతిబంధకాలయ్యాయి. ఒకనాడు ఇంటి పనుల్ని వదలి తిరుపతి కొండ చేరుకున్నాడు. సెలయేరుగా ప్రారంభించిన సంకీర్తన రచన నదిగా మారి మహానదిగా మారి వెల్లువై విస్తృతి జలపాతంగా వర్ధిల్లింది. ఆయన్ని పదకవితా పితామహుడిగా చేసింది.

అన్నమయ్య సంతరించుకొన్న సామగ్రి వాస్తవంగా కావ్యకర్తకు ఉండవల్సింది. చేసినది పద రచన. కావ్య కర్త అయినాడు పదకర్త అయినాడు.

అన్నమయ్య రచించిన సంకీర్తనలు తరువాతి పద కర్తలకే, వాగ్గేయకారులకి మార్గదర్శకమైనాయి. ఇతని తరువాత ఇతని వంశలో పుత్రపౌత్రులు ఇతని అడుగు జాడల్లో నడిచి పదకవులయ్యారు. వారికి అన్నమయ్య పదాలే మార్గదర్శకాలయ్యాయి. తన తరువాతి వారికి వెలుగుబాటై తాను రచించిన పద కవితా ప్రవాహాలతో శ్రీ వేంకటేశ్వరుణ్ణి కీర్తించి

ఆత్మ కల్యాణంతో పాటు లోక కల్యాణాన్ని సాధించిన మహామనిషి. అన్నమయ్య కీర్తి ఆచంద్రార్కమైనది. ఈ విధంగా తన ప్రతిభా సామర్థ్యాలతో పదకవితా కన్యకు నడకలు నేర్పి అద్భుతమైన శ్రీ కవితా మాలతను సాహిత్య ప్రపంచంలో నిలిపి తరువాత కవులకి పదకర్తలకి మార్గదర్శకుడైన అన్నమయ్య పదకవితకు పితామహుడై "పదకవితా పితామహుడ"య్యాడు

అన్నమయ్య కేవలం పదకవితా పితామహునిగా సంకీర్తనాచార్యునిగా ప్రసిద్ధి పొందటమే గాక ఇలా అనేక విధాలుగా తన ప్రతిభా నైపుణ్యాన్ని ప్రకటించాడు.

## 4.2. ద్విపద కర్తగా :-

ప్రజానీకానికి సులభంగా అర్థమయ్యేందుకు అన్నమయ్య సంకీర్తనలు రచించడమే కాకుండా ద్విపదల్లో కూడా కావ్యాలు వెలువరించాడు. అన్నమయ్య ద్విపదల్లో వెలువరించిన 'రామాయణం' లభించక పోవడం తెలుగు వారి దురదృష్టం. కాని అన్నమయ్య

సంకీర్తనాత్మకంగా వెలయించిన 'రామకథ' మాత్రం లభ్యం. సంకీర్తనల్లో కృష్ణకథను వివరించినట్లు అనేక అంశాల్లో రామకథను వివరించలేదు. అల్పాక్షరంలో 'అనల్పార్థ రచనా వైపుణ్యం ప్రదర్శించి సంకీర్తనాత్మకంగా రామకథను వెలయించాడు.

## 4.3. మంజరీ ద్విపద కర్తగ :-

అన్నమయ్య రచించిన మరో ద్విపద కావ్యం 'శృంగార మంజరి'. దీన్ని మంజరీ ఛందంలో రచించాడు. ఇది ప్రబంధ రీతిలో రచింపబడి తరువాత వెలసిన ప్రబంధ కర్తలకు మార్గదర్శకమైంది. దోహదక్రియలు, నాయికా నాయకుల వనవిహారాలు, విరహం, శైత్యోపచారాలు మొదలైన వర్ణనలతో మనోహరంగా సాగినదీకావ్యం. విస్తృత ప్రణాళికతో రచించిన ప్రబంధానికే మాత్రం తీసిపోని కావ్యం. దీనిలో ప్రధాన రసం శృంగారం. తేట తెలుగు పలుకులతో శృంగార మంజరిని 514 పాదాలతో రచించి శ్రీ వేంకటేశ్వర స్వామికి అంకితమిచ్చాడు అన్నమయ్య.

## 4.4. శతక కర్తగా :-

అన్నమయ్య తిరుపతి కొండ చేరుకొని శయనించిన సమయంలో జగదాంబ అలివేలు మంగ కనిపించిన ప్రసాద ప్రభావంతో 'సరస కవిత్వ వాక్ప్రౌఢి నెరయగ' ఆశువుగా ఒక శతకం చెప్పాడు. 'వేంకటేశ్వర' అనే మకుటంతో అన్నమయ్య ఈ శతకాన్ని అలిమేలు మంగకు అంకితంగా చెప్పాడు.

"అమ్మకుఁ దాళ్లపాక ఘనుఁ డన్నఁడు పద్యశతంబు చెప్పె గా
కొమ్మని వాక్ప్రసూనముల గూరిమితో నలమేలు మంగకున్
నెమ్మది నీవు చేకొని యనేక యుగంబులు బ్రహ్మకల్పముల్
సమ్మద మంది వర్ధిలను జవ్వన లీలల వేంకటేశ్వరా!"[1]

అని చంపకోత్పలమాలలతో అలిమేలు మంగకు శతకం సమర్పించాడు. "శతకములు పదిరెండు" రాసినట్లు చిన్నన్న రాసిన 'అన్నమాచార్య చరిత్ర' ద్వారా తెలుస్తుంది. కానీ ఆ పన్నెండు శతకాల్లో మనకు లభించింది ఒక్క శతకం మాత్రమే. అదే శ్రీ వేంకటేశ్వర శతకం. ఇది మొట్టమొదటి

శృంగార శతకం. అన్నమయ్య స్వామిపై చెప్పిన శృంగా-
రిభాషలో సంకీర్తనలను ఆయన సంతతి రాగిరేకుల్లో
భద్రపరచినట్లు శతకాలను భద్రపరచలేదు కాబోలు.
లేదా రాగిరేకుల కెక్కించినా శ్రీ కామిశెట్టి శ్రీనివాసుల శెట్టిగారు
పలికినట్లు "రాగం విలువ తెలియని జాతి రాగికోసం
వాటిని కరిగించుకొన్నవి"[1] కాబోలు

4.5. లక్షణ కర్తగ :-

సుమారు 32 వేల సంకీర్తనలు
రచించి సంకీర్తనాచార్యునిగా ప్రసిద్ధి పొందిన అన్నమయ్య
సంకీర్తనా లక్షణాన్ని సంస్కృతంలో రచించినట్లు తెలుస్తుంది.
దీనిలో —

"భరతాదుల గ్రంథంబుల
విరచించిన లక్షణముల వేంకట భూమీ
ధరవర కీర్తన లక్షణము
లురు పద కవితా పితామహుండేర్పరచెన్"[2] అనే

---

1. అన్నమాచార్యులు - కె. శ్రీనివాసుల శెట్టి, పుట - 64
2. సంకీర్తన లక్షణం - చినతిరుమలాచార్యుడు, 13 పద్యం.

"పావనములు హరిభక్తి వి
భావనములు సర్వమంత్ర పరమ రహస్య
స్థాపనములు గాయనిక
రావనములు తాళ్ళపాక అన్నమయ్య పదములు"[1]

అని చిన తిరుమలయ్య పేర్కొన్నాడు.

అన్నమయ్య సంస్కృతంలో రచించిన సంకీర్తనా లక్షణం రచనకు పెద తిరుమలాచార్యుడు వ్యాఖ్యానం రాయగా చిన తిరుమలయ్య పద్యరూపాన చెప్పానని పలికినాడు. తాతగారి సంస్కృత గ్రంథం లభించక పోయినా మనవడి ఆంధ్రీకృతి లభిస్తుంది. సంకీర్తన లక్షణంలో చెప్పిన అనేక లక్షణాలకు లక్ష్యాలుగా అన్నమయ్య సంకీర్తనలు రచించాడు.

---

1. సంకీర్తన లక్షణం — చిన తిరుమలార్యుడు, 3 పద్యం.

4.6. బహుభాషా వేత్తగా :-

'సకల భాషలను నానాప్రబంధముల్ చేసి' అని చిన్నన్న చెప్పడం వల్ల అన్నమయ్య బహుభాషా పాండిత్యాన్ని గమనించవచ్చు. చిన్నన్న సకల భాషలను అని పేర్కొన్నాడే గాని ఆయా భాషల వివరణ మాత్రం ప్రస్తావించలేదు. అన్నమయ్యకు సకల భాషల్లోను అనేకమైన ప్రబంధాలను రాసేందుకు కావలసిన పాండిత్యం వుందని తెలుస్తుంది. బహుశా అన్నమయ్య అష్టభాషల్లో ప్రబంధాలను రచించి ఉండవచ్చు. ఆ ప్రభావం తోనే చిన తిరుమలాచార్యుడు అష్టభాషా దండకం రచించి ఉండవచ్చు.

అన్నమయ్య తేటతెనుగు మాటలతో సంకీర్తనా సాహిత్యాన్ని సృష్టించడమే గాక సంస్కృత భాషా పాండిత్యంతో సంకీర్తనలు రచించినట్లు తెలుస్తుంది. సంస్కృతంలో కూడా యతి ప్రాసల నియమాలకు అనుగుణంగా సంకీర్తనలు రచించాడు.

అన్నమయ్య సంస్కృత సంకీర్తన రచనల్లో

శృతి సుభగత్వం అధికం. శబ్దాలంకార రచనా సామర్థ్యం
అన్నమయ్య రౌద్రమూర్తియైన నారసింహుని

" శ్రీ రాగం :- ఘోర నేత్రానల ప్రబల విద్యుల్లతా
కేళి విహార లక్ష్మీ నారసింహా
దారుణోజ్జ్వల ధగద్ధగిత దంష్ట్రానల వి
కార స్ఫులింగ సంగక్రీడయా
వైరి దానవ ఘోర వంశ భస్మీకరణ-
కారణా ప్రకట వేంకట నరసింహా " (1-281)

అని వర్ణించాడు. వేంకట కృష్ణుని
కురంజి :- మందర ధర మధు సూదన
నంద గోప నందనా
నరసింహా గోవింద నవనీతానంద
హరి ముకుంద నయనార విందా
శౌరి వరద గరుడ గమన రూప
గురు చాప యదుకుల దీపా " (1-267)
అని వర్ణించాడు.

అన్నమయ్య దివ్య భాషలో
'వేంకటాచల మాహాత్మ్యం' రచించినాడట. అది అలభ్యం.
అన్నమయ్య తెలుగు నుడికారాన్ని వశీకరించుకొని వర్ణించిన
తీరు ఆయన చేసిన బహుముఖీనాత్మైన సంకీర్తనల్లో
ప్రదర్శితమైంది.

## 4.7. వ్యక్తిత్వం :-

పద కవితా పితామహుడిగా,
ద్విపద కర్తగా, మంజరీ ద్విపద కర్తగా, శతక కర్తగా,
లక్షణ కర్తగా, బహుభాషావేత్తగా సముచిత స్థానాన్ని
ఆక్రమించుకొన్న అన్నమయ్య వ్యక్తిత్వం ఎటువంటిదో
తెలిసికోవడం అవసరం. అన్నమయ్య వ్యక్తిత్వం
తెలిసికొనేందుకు ఆయన జీవిత చరిత్ర సంకీర్తనలు
ఆధారమౌతున్నాయి.

శ్రీ వేంకటేశ్వరుని నందకాంశాన
జన్మించిన అన్నమయ్యకు తిరుమల నాథుని భక్తిరసం
తల్లి ఉగ్గుపాలతో రంగరించి పోసింది. నరనరాలలో

ప్రస్తుతమున్నట్లు వేంకటేశ్వర స్వామికి [illegible]
అంటున్నారనే గడ్డి తీసుకున్నందుకు బాలుడు తిరుమలకి
చేరుకొని భక్తిపారవశ్యంతో అలమేలు మంగా విభుని
కీర్తించాడు. అనతికాలంలో విశిష్టాద్వైత సిద్ధాంతాలను
పూర్తిగా ఆకళింపు చేసుకొన్నారు. అత్యంత
సమర్థవంతమైన సంకీర్తనలు రచించి తమ ఇలవేల్పైన
శ్రీనివాసునికే అంకితమిచ్చారు. వేంకటనాథుని ప్రసక్తి
లేకుండా ఒక్క సంకీర్తన కూడా రచించలేదు.
పరమేశ్వరుని పాదారవిందాలపై భక్తిని నిలిపి అన్నమయ్య
"నమ్మిన దొకటే నాకు నీ శరణము" అని పలికినాడు.
భగవంతుని శరణుకోరి సేవించిన అన్నమయ్య.

" మాళవి :- బలవంతుడు హరికే పట్టితిని
తలచిన దెల్లా దక్కెను నాకు
దురిత ధ్వంసుడు దుఃఖ విదారుడు
అరి భయంకరుడచ్యుతుడు
సిరివరుడితనిని చేకొని కొలిచిన

పరము సుఖమే వారి భయముపుట్టదు (2-77)"

అని భయం లేదని పరము సుఖమే దక్కినదని పలికినాడు.

అన్నమయ్య నరులను అసహ్యించుకోకుండా సంకీర్తనలను రచించాడు. కాని ఆ కాలంలో కొందరు ఇతరులను సేవించడం చూసి అన్నమయ్య —

" శంకరాభరణం :-

బెట్టి నరుల చేటి జీవనము
కంచుక శ్రీవారి నీవే కరుణింతు గాక
అడవిలో మృగజాతియైనఁ గాఁ వచ్చుఁ గాక
పడి నితరులఁ గొలువఁగ వచ్చునా
పుడమిలోని పక్షియై పుండఁగ నైనఁ వచ్చుఁ గాక
విడువక కెవ్వరికైనా వేఁడ వచ్చునా "(1-397)

అని పలికి నరుల జీవనాన్ని అసహ్యించుకొన్న శ్రీవారి ఆ నరులను కరుణించాలని కీర్తించాడు. ఇదే అన్నమయ్య వ్యక్తిత్వంలోని ఔన్నత్యం.

ఇద్దరు భార్యలను కట్టుకొని సంసారాన్ని సాగించిన అన్నమయ్య సంసార జీవితం పట్ల విముఖత వ్యక్తం చేశాడు. 'మంచిది గదే సంసారమా' అని సంసారాన్ని సరిగాని పల్కుతూ వెంటనే "మద మత్సరములు మానినా" అని స్పష్టం చేశాడు. ఇతరులకు సంసారం జమునోరిలో బ్రతుకు వసులకు తోసిన దిక్కాగా

"ఇలలోన తిరువేంకటేశా నీ దాసులకు
చలువలకు గడు జలువ సంసారము" (11-20)

అని అన్నమయ్య వెంకటు దాసులకు మాత్రము చలువలకు కడు చలువ అని విశదీకరించినాడు.

సమతావాదంగా చెప్పబడు తున్న సర్వమానవ సమానత్వాన్ని 15వ శతాబ్దిలోనే అన్నమయ్య వివరించాడు. భగవంతుని దృష్టిలో సకల జీవరాసులు సమానమేనని జాతి కులాల ప్రాధాన్య మీయరాదని చెప్పినాడు. మానవుడు కులాలకి

ప్రాధాన్య మీయక సత్యాన్ని గుర్తించాలని సూచించాడు. ఈ విధమైన భావంతో –

"నిండార రాజు నిద్రించు నిద్రయు నొకటే
అండనే బంటు నిద్ర అదియు నొకటే
మెండైన బ్రాహ్మణుడు మెట్టు భూమి యొకటే
చండాలుడుండేటి సరిభూమి యొకటే" (2-385)

అని వివరించాడు.

స్త్రీ పురుషులిద్దరూ మనుషులేనని విభేదాలు చూపరాదని యిద్దరూ సమానమేనని సమతావాదాన్ని బోధిస్తూ –

"పొలతులు జీవులే పురుషులు జీవులే
తలప భావభేదములే గాని
బలిమి స్వతంత్రము పరస్వతంత్రమొకరికి
మేలుమేనిందులో చెల్లిపోనాధకులే" [1]

అని వివరించాడు.

---

1. పద కవితా వైజయంతి – పొన్నా లీలావతమ్మ. పు. 294

అన్నమయ్య చివరి దశలో తనను వేంకటేశ్వర సన్నిధికి చేర్చమని కోరుకున్నాడు. దేవదేవుని సాయుజ్యం పొందేందుకు తనను వేంకటేశ్వర స్వామి సమీపానికి చేరవేయాలని పలుకుతున్నాడు. ఈ సంకీర్తన చూడండి.

" పిన్ననాంటి నుండి పెంచిన ఈ దేహము
మున్నిటు వలె గాదు ముదిసీని
- - - - - - - - - - - - - - - -
కింకపు కిసరు చేత కొట్టిన దేహము
వంకపు తెరువుగల వడి సీని
యింక నీ విధి చేత నెప్పుడేడు బడునో
వేంకటేశుఁ జేరబడ వేయఁగదరే" (1-305)

ఈ విధంగా జీవితం కొనసాగించిన అన్నమయ్య స్వార్థాన్ని త్యజించి పరమాత్మని పూజించి తన జీవితాన్ని తిరుమల శ్రీనివాసునికే అంకితం గావించినట్లు స్పష్టమౌతుంది.

## 4.8. ఆంధ్ర సాహిత్యంలో అన్నమయ్య స్థానం:-

అన్నమయ్య వ్యక్తిత్వాన్ని భిన్న కోణాల నుంచి పరిశీలించిన సందర్భాన ఆయనకు ఆంధ్ర సాహిత్యంలో గలస్థానాన్ని కూడా చర్చించటం అవసరం.

ఆంధ్ర సాహిత్యంలో పద్య కవితకు నన్నయ ఆద్యునిగా ప్రశస్తి పొందిన విధంగానే పదకవితకి దాని గీతాలకి ఆద్యుడైన అన్నమయ్యకు 'పదకవితా పితామహుడని' ప్రశస్తి లభించింది. నన్నయకు పూర్వం పద్యకవితకు సుస్థిర రూపం గానీ ప్రామాణికతగాని లేదు. ప్రవాహరూపంలో ఉన్న తెలుగు భాషకు ఒక ప్రామాణికత నేర్పరచి ఆంధ్ర మహాభారతాన్ని రచించాడు. అన్నమయ్య పూర్వం వెలువడ్డ గేయ రచనలు కూడా పొడిపొడిగా వెలసిన లఘు రచనలే! కాని ప్రఖ్యాత కవులు ప్రామాణికంగా రచించిన రచనలు లేవు. నన్నయ తెలుగు భాషకు ప్రామాణికత నేర్పరచి పద్యకవితగా

పఠింపగా అన్నమయ్య, జానపదుల వాఙ్మయాలలో ఉన్న పెక్కు పదసంపదను ఉచ్చరించటి శిష్ట రచన గావించి పదకోశాలు పుస్తకాలకి ప్రస్తుతం ఉన్నాను.

కలియుగ దైవమైన శ్రీనివాసుని

కీర్తి సంకీర్తనలతో మొట్టమొదట కొనియాడిన తెలుగు కవి అన్నమయ్య. అన్నమయ్యకు పూర్వం భక్తకవులున్నా శ్రీ వేంకటేశ్వర స్వామిని వర్ణించిన వారు కన్పించరు. అన్నమయ్య తరువాత తిరుమల నాథుని కొనియాడింది తాళ్ళపాక వంశీయులు. అన్నమయ్యకు కొంచెం తరువాత కాలానికి చెందిన సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీ కృష్ణదేవరాయలు 'ఆముక్తమాల్యద'లో శ్రీనివాసుని వర్ణించి తరించాడు. శ్రీ కృష్ణదేవరాయల తరువాత పింగళి సూరన 'కళాపూర్ణోదయం'లో తిరుమల క్షేత్రాన్ని, స్వామి పుష్కరిణిని, శ్రీ వేంకటేశ్వరుని దివ్యలీలా విగ్రహాన్ని మనోహరంగా వర్ణించాడు. తాళ్ళపాక

వారితో పాటు తరిగొండ వెంగమాంబ అనేకమంది
నివసించి శ్రీనివాసునే అనంత భక్తి భావంతో కీర్తించింది.
ఈ విధంగా పద్మ కవులు వేంకట నాథుని వర్ణించినట్లు
తెలుస్తుంది. కానీ మొట్టమొదటగా వర్ణించిన అన్నమయ్యను
మించి వర్ణించిన వారు తెలుగు సాహిత్యంలో లేరనుట
సహజోక్తి. అన్నమయ్య నోటివెంట శ్రీనివాసుడే పదాలు
పలికించినాడంటారు. ఆయన పలికిన పలుకులనే
అన్నమయ్య రాశాడంటారు. వర్ణించవలసినది
అలమేలు మంగా శ్రీనివాసుల్నే అయినా సహృదయ
మనోజ్ఞంగా కొనియాడిన అక్షర శిల్పి అన్నమయ్య.
ఆంధ్ర సాహిత్యంలో శ్రీనివాసుని వర్ణించిన కవులందరి
కంటే అన్నమయ్య అగ్రస్థానాన్ని ఆక్రమించాడని
అనడం ఎంతమాత్రం అతిశయోక్తి కాదు.

అన్నమయ్య శ్రీ వేంకటేశ్వర స్వామిని
తొలి సారిగా సంకీర్తన రూపంలో వర్ణించిన ఆంధ్రకవి.
ఆ తరువాత వెలసిన పదకవులెందరో శ్రీనివాసుని వర్ణించి

ఆరుద్రగారు: అన్నమయ్య రచనా వైదుష్యాన్ని వర్ణిస్తూ ఆరుద్ర గారు "వైష్ణవాన్ని బమ్మెర పోతరాజుగారు పద్య కావ్యాలలో రచిస్తే అన్నమయ్య పదకవిత్వంగా రూపొందించారు. విశిష్టాద్వైతాన్ని మతంగా స్వీకరించినందు వల్లనే అన్నమయ్య ఈ సాహసాన్ని చేశారు. ఏమంటే ఆనాటికే పదకవిత్వం అంటే పండితులకు ఈసడింపు. తెలుగు పండితులు ఏమనుకొన్నా సరే, ద్రావిడ వేదంతో తమిళ కవిత్వంతో ప్రత్యక్ష సంబంధమున్న విశిష్టాద్వైతాన్ని స్వీకరించిన అన్నమయ్య ఆ భాషలోని మధుర భక్తినంతా అనుభవించి తత్తుల్యమైన గేయాలను తెలుగులో రాయాలనుకొని ప్రపంచంలో ఏ మొదటి రకం కవిత్వానికి తీసిపోని రచనలు చేశారు. తమిళంలో కవిత్వమంటే పాటలే! వాటికి సాహిత్య గౌరవముంది. అన్నమయ్య సంకీర్తనలను ఉత్తమ సాహిత్యం అనకపోతే అనిన వాళ్ళదే లోపం"[1] అని పలికినారు. ప్రపంచంలో ఏ మొదటి రకం కవిత్వానికి అన్నమయ్య సాహిత్యం తీసిపోదని చెప్పినారు.

---

1. సమగ్రాంధ్ర సాహిత్యం - ఆరుద్ర, పు 160.

[illegible] సప్తస్వరములకు ఆయన మహాత్మ్యం అభివ్యక్తం కాగలదు. అన్నమయ్య ఆచార్యత్వాన్ని శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు "తెలుగులో పదకవిత్వం రచించిన వారిలో ఇతని కంటె ప్రాచీనులు మనకు గోచరింపరు. గేయ కవిత మనుష్యునకు పరమ ప్రాచీనమైన రచన. నిజమే కనుక ఇతర భాషలవలె తెలుగులోనూ అనాదిగా పాటలు రచించిన స్త్రీ పురుషులు ఎందరో ఉండి ఉంటారనేది సంభావ్యమే! కాని అవన్నీ కాలగర్భంలో మరుగున పడిపోయినవి. ఉన్నవాని కాల ప్రమాణం మనకు తెలీదు. కృష్ణమాచార్యుని సింహగిరి వచనాలు అన్నమయ్యకు ముందే పుట్టినా అవి గేయ రచనలే. అయినా అవి అంగాంగ విభాగములేక అఖండ గద్య ధారగా గేయ గంధులుగా మాత్రమే ఉన్నవి"[1] అని పలికినారు. దీనిని బట్టి అన్నమయ్యకు గల స్థానం మనం ఊహించవచ్చు. పదకవుల పంక్తిలో అగ్రతాంబూలం అన్నమయ్యదేనని మనం గ్రహించవచ్చు.

---

1. రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, తి.తి.దే.- తెలుగు వెలుగు స్వర్ణోత్సవ సంచిక, పుట—119, 1984.

అన్నమయ్య తరువాత ప్రశంసలు

కీర్తించిన మహానుభావుల్లో త్యాగయ్య, క్షేత్రయ్య, మునిపల్లె సుబ్రహ్మణ్య కవి ప్రసిద్ధులు. అన్నమయ్య ప్రకటించిన భావాలు, చేసిన కల్పనలు సృష్టించిన పలుకుబళ్ళు. అలంకారాలు, అనన్యసామాన్యాలు. సహజసిద్ధమైన కవితా శిల్పంతో పదునైన భావనాశక్తితో ప్రసూనాల వైవిధ్యంతో అన్నమయ్య సాగించిన కవితా ప్రవాహం ప్రశంసనీయం. అన్నమయ్యను మూర్తీభవించిన తెలుగు తనంగా భావించవచ్చు. అన్నమయ్య సాహితీ వ్యవసాయమంతా దేశీ తెలుగు లో సాగింది. ఆయన పదాల్లో అడుగడుగునా సామెతలే దర్శనమిస్తాయి. తెలుగు జాతీయాలను ఆకళింపు చేసుకొన్న ఈ దేశీ కవితా కృషీవలుడు పద సంకీర్తనంలో మెండుగా పంటలు పండించాడు. సంగీతమయం, సరస కోమలమైన అన్నమయ్య దేశీ కవిత మనోహరం హృదయరంజకం.

అన్నమయ్య శృంగార ఆధ్యాత్మిక సంకీర్తనలు కేవలం ఊహాజనితాలు కావు. భక్తి భావం పెల్లుబికి, కవితావేశం పొంగిపొర్లిన ప్రవాహంగా వ్రాసిన సంకీర్తనలు. శృంగార సంకీర్తన చెప్పినా, ఆధ్యాత్మిక సంకీర్తన చెప్పినా ఏదో ఒక ప్రత్యేకత సహృదయుల మనసుకు హత్తుకునేటట్లు చెప్పగల నేర్పు అన్నమయ్యకు ఆ జన్మ సిద్ధం. అన్నమయ్య శృంగార సంకీర్తనలు చదివిన విరాగైనా భావోద్వేగుడు కాక తప్పదు. ఆతని శృంగార రసాబ్ధిలో ఓలలాడవలసిందే. అదే విధంగా సంసార సాగరంలో శృంగార రసలోలుడైన గృహస్థుడైనసరే అన్నమయ్య ఆధ్యాత్మిక సంకీర్తనలు విన్నవెంటనే విరాగి కాక తప్పదు. ఈ విధమైన ప్రత్యేకత అన్నమయ్యకు కలదని చెప్పడం సహజోక్తి.

•

అన్నమయ్య తరువాత వెలసిన పదకర్తలెందరికో మార్గదర్శి అయ్యాడు. అన్నమయ్య ఆధ్యాత్మిక సంకీర్తనలు కంచెర్ల గోపన్న సంకీర్తనలకు,

మునిపల్లె, సుబ్రహ్మణ్య కవి రచించిన అధ్యాత్మ సంకీర్తనలు, నాదోపాసకులైన త్యాగయ్యకు ఆధారములైనాయి. అన్నమయ్య శృంగార కీర్తనల క్షేత్రయ్య, సారంగపాణి మొదలగు పద కవులకు ఆదర్శప్రాయమైనవి.

పదకవిత అన్నమయ్య కాలంలో విస్తృతంగా గౌరవాదరాలకు పాత్రమైనది. అన్నమయ్య పాదాలను సాక్షాత్తు నరసింగ భూపాలుడు పన్నీటితో కడిగి అన్నమయ్య ఎక్కిన పల్లకీని ఒకవైపు మోసినాడు. పద కవితకు కనకాభిషేకం జరిగిన కాలమది. అన్నమయ్య నాడు ప్రారంభమైన పదకవితా వృక్షం తరువాత అనేక శాఖలుగా విస్తరిల్లి వర్ధిల్లింది.

అన్నమయ్య ప్రభావం ఇతరులపై ఉండటాన్ని బాలాంత్రపు రజనీ కాంతరావు గారిట్లు పలికినారు. " అన్నమయ్య నారు పోయని తెలుగు గేయ క్షేత్రమున క్షేత్రయ్య పదోద్యానము గాని, త్యాగయ్య

కీర్తనా ప్రబంధావసం గాని ప్రచురింపబడిన కావ్య అంతే ఎంత సూత్రమైన అతిశయోక్తి కాదు"[1]

పై విషయాలన్నింటిని పరిశీలించిన అన్నమయ్య రచనా నైపుణ్యం అనన్య సామాన్యమైనదే అవుతుంది. అన్నమయ్య అర్థ శబ్దాలంకార రచనా నైపుణ్యంతో ఆంధ్ర శారదను వివిధ రకాల ఆభరణాలతో అలంకరించి వినూత్న కాంతులు ప్రసరింపజేసిన ఆలంకారికుడు. తెలుగు నుడికారాలను పలుకుబడులను కుప్పలు తెప్పలుగా కుమ్మరించిన జాతీయ కవి. భక్తి భావాలు చొప్పించి భక్తి సిద్ధాంతాలు చర్చించి నాస్తికులను కూడా ఆస్తికులుగా చేయగల భక్త కవిరత్నం. అన్నమయ్య పద కవులకు సార్వభౌముడు. సంకీర్తనలకు లక్షణ గ్రంథం రచించిన కీర్తి అన్నమయ్యకు దక్కినది. వేదాంత సారాన్ని సంకీర్తన రూపాన అందించిన ఘనత కూడా ఆయనకే లభించింది. తిరుమల క్షేత్రంలో అనేక ఉత్సవాలను ప్రారంభించి వాటికి సంబంధించిన సంకీర్తనలు రచించిన

---

1. అన్నమాచార్యుల వారి అధ్యాత్మిక శృంగార సంకీర్తనలు స్వరసహితము, పుట xxx.

ప్రశస్తి సాహిత్యానికి లభించినది. అన్నమయ్య తిరుమల
అసంఖ్యాకంగా అద్భుతంగా సంకీర్తనలు రచించి వ్రాసినాడు,
రచించినా అగ్రగామిగా నిలిచాడు. లక్షణశుద్ధి కలిగిన
రసజ్ఞ పదకర్తగా సంకీర్తనలను వెలయించిన
సంకీర్తనాచార్యుడు. కలియుగ దైవమైన శ్రీనివాసుని
దివ్యమంగళ స్వరూపాన్ని తెలియజెప్పుగా. వర్ణించిన
తెలుగు తల్లి ముద్దు బిడ్డ అన్నమయ్య.

తెలుగు వారి భక్తి గీతాలను భువనాంతరాళంలో
ప్రతిధ్వనింపజేసిన గాయకోత్తముడు. ఇహలోక భక్తి
సామ్రాజ్యాన్ని అమోఘంగా పరిపాలించి పరలోక
పరలోక భక్తి సామ్రాజ్యాన్ని తేదుకు పయనం కట్టిన
పరమాత్ముని ఆరాధన తపి అన్నమయ్య. భక్తి భావం,
సంకీర్తన రచన ముమ్మూర్తుల మూర్తీభవించిన మూర్తి
అన్నమయ్య. సుకృతుల వలన రసనిద్ధుడైన కవీశ్వరుడు
అన్నమయ్య.

కొంరంమర్కరంగం సల్లస్

# ఉపయుక్త గ్రంథసూచిక:-

1. అనంత కృష్ణశర్మ, రాళ్ళపల్లి - తిరుమల తిరుపతి దేవస్థానం,
తెలుగు వెలుగులు,
స్వర్ణోత్సవ సంచిక, 1984

2. అన్నమయ్య, తాళ్ళపాక - 'శ్రీ వేంకటేశ్వర శతకం'
విశ్వశ్రీ ప్రచురణలు,
512, బాలాజీ కాలనీ,
తిరుపతి.

3. అన్నమయ్య, తాళ్ళపాక — ఆధ్యాత్మిక సంకీర్తనలు
I, II, XI సం.పు,

4. అన్నమాచార్యుల వారి ఆధ్యాత్మిక సంకీర్తనలు - స్వరసహితం,
ప్రథమ సం.పు.
తిరుమల తిరుపతి దేవస్థానంవారి
ప్రచురణ
సంపా. వి. వేదవ్యాస పురుషోత్తం.

5. [illegible] — తిరుమల తిరుపతి దేవస్థాన ప్రచురణ,
కూర్పు. శ్రీకామిశెట్టి శ్రీనివాసులశెట్టి.

6. అప్పకవి, [illegible] — 'అప్పకవీయం,'
వావిళ్ళవారు, 1966

7. [illegible] — తాళ్ళపాక కవుల లఘు కృతులు
వివిధ 'సాహిత్య ప్రక్రియలు,'
ప్రభాకర ప్రచురణలు,
ప్రథమ ముద్రణ,
హైదరాబాద్,
మే 19, 1974.

8. ఆరుద్ర — 'సమగ్రాంధ్ర సాహిత్యం'
ఆరవ సంపుటం, 1965.

9. గంగప్ప. ఎస్ — 'తెలుగులో పదకవిత'
శశి ప్రచురణలు
శ్రీనివాసనగర్, గుంటూరు, 1983.

10. గంగప్ప. ఎస్ — అన్నమయ్య పురంధర దాసులు సమాగమనం,
భారతి (వ్యాసం),
మాస పత్రిక, జూన్, 1982.

11. [illegible] చిన తిరుమలాచార్యులు, తాళ్ళపాక — 'సంకీర్తనాలక్షణం'

12. రజనీకాంతరావు, బాలాంత్రపు. — 'ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము'
రెండవ ముద్రణ,
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌజ్,
విజయవాడ, 1975.

13. లీలావతమ్మ, పొన్నా — 'పదకవితా వైజయంతి'
పొన్నా పబ్లికేషన్స్,
ప్రథమ ముద్రణ, 1993.